
www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 30 ఆగస్టు 2023
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





సమగ్ర ఓటరు జాబితాకు సహకరించాలి

ప్రజాశక్తి-నెల్లూరు పరిపూర్ణమైన ఓటర్ జాబితా తయారీకి రాజకీయ పార్టీలు పూర్తి సహకారం అందించాలని నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ కోరారు. స్థానిక కార్పొరేషన్ లోని కమిషనర్ కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్ల జాబితా సవరణపై కమిషనర్ మంగళవారం సమావేశం నిర్వహించారు. సమీక్ష లో భాగంగా రాజకీయ పార్టీల ప్రతినిధులు కొన్ని సమస్యలను కమిషనర్ దష్టికి తీసుకురాగా వాటిని పరిష్కారానికి సానుకూలంగా స్పందించారు. కమిషనర్ మాట్లాడుతూ నగర పాలక సంస్థ పరిధిలోని ఓటర్ల జాబితా రూపొందించడంలో బూత్ లెవెల్ అధి కారులకు సహకరించాలని రాజకీయ పార్టీల ప్రతినిధులకు కమిషనర్ సూచించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు వై.సి.పి., టి.డి.పి, సిపిఎం నుంచి చంద్రశేఖర్ రెడ్డి, భువనేశ్వరి ప్రసాద్, శ్రీధర్, నరసింహా,రమణ తదితరులు పాల్గొన్నారు.



మోడీ, జగన్ తోడుదొంగలు

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ విమర్శ



మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్ కేంద్రంలో నరేంద్ర మోడీ రాష్ట్రంలో జగన్ తోడుదొంగలుగా తయారై కేంద్ర రాష్ట్రాలను అధోగతి పాలు చేశారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకష్ణ విమర్శించారు. సిపిఐ రాష్ట్ర బస్సు యాత్రలో భాగంగా మంగళవారం నెల్లూరుకు చేరుకుంది. టౌన్ హాల్లో నిర్వహించిన బహిరంగ సభలో రామకష్ణ మాట్లాడుతూ లక్షలమంది పోరాటం 32 మంది బలిదానం చేయడంతో విశాఖ ఉక్కు సాధన జరిగిందని తెలిపారు.దానిని ఇపుడు కేంద్రం ప్రయివేట్ సంస్థలకు ధారాదత్తం చేయడానికి పూనుకుందన్నారు. దానిని నిలబెట్టుకునేందుకు పోరాటం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మోడీ తొమ్మిది సంవత్సరాలలో రూ.155 లక్షల కోట్లు అప్పుచేసి దేశాన్ని అప్పుల పాలు చేశారన్నారు. మోడీ ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమై నన్నారు. ప్రభుత్వ ఆస్తులను ఆదాని, అంబానీకి ధారాదత్తం చేశారన్నారు. మతాల మధ్య చిచ్చు పెట్టి రాజకీయ లబ్ది పొందడానికి మోడీ కుట్ర చేస్తున్నారని విమర్శించారు. 2024 సంవత్సరంలో జరగబోయే ఎన్నికలకు 26 రాజకీయ పార్టీలు ఒకే తాటిపైకి వచ్చి ఉమ్మడి అభ్యర్థిని నిలబెట్టి మోడీని గుజరాత్ కు సాగనంపడానికి పిలుపునిచ్చారు. నాలుగున్నర సంవత్సరాలలో రాష్ట్రంలో అరాచక పాలన సాగుతుందన్నారు. జగన్ 9 లక్షల కోట్ల అప్పులు చేసి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారన్నారు. అధికారంలోకి వస్తే 200 యూనిట్ల లోపు విద్యుత్తును ఫ్రీగా ఇస్తామని ఈ నాలుగున్నర సంవత్సరాలలో ఏడుసార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి సామాన్యులపై ఆర్థిక భారాన్ని మోపారన్నారు. ప్రజలపై చెత్త పన్ను ఇసుక మాఫియా నాసిరకం మద్యంతో ఆర్థిక నేరాలకు పాల్పడుతున్నారు. జగన్ అని ఆయన విమర్శించారు. అధికార పార్టీ నాయకులు, మంత్రులు, ఎంఎల్ఎలు గజదొంగలుగా మారి రాష్ట్రాన్ని దోచుకుం టున్నారని ఆయన తీవ్ర స్థాయిలో విమర్శించారు. ఇసుక మద్యం అమ్మకాల డబ్బులను తాడేపల్లి ప్యాలెస్ లో దాచి ఆ డబ్బుతో ఓట్లు కొని మరల 24వ సంవత్సరంలో జరుగు సాధారణ ఎన్నికల్లో అధికారంలోకి రావడానికి ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మించడంలో జగన్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. జగన్ కేసులకు భయపడి కేంద్రం వద్ద కాళ్లబేరాలకు పోతున్నారన్నారు. కొత్త పరిశ్రమలు తీసుకురాక పోగా ఉన్న అరకొర కంపెనీలను ఇతర రాష్ట్రాలకు ఐటీ రంగంలో రాష్ట్రం 0.14శాతంలో చివర స్థాయిలో ఉంద న్నారు. రాష్ట్ర విభజన తర్వాత రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పూర్తిగా దిగజారిందన్నారు. ఉద్యమకారులను గృహ నిర్బంధం చేసి ఉద్యమకారుల గొంతు నొక్కి ప్రయత్నం జగన్ చేస్తున్నారని విమర్శించారు. చంద్రబాబు బిజెపితో పొత్తుకుపోతే జగన్‌కు లాభం చేకూరుతుందన్నారు. అసెంబ్లీలో నలుగురు కమ్యూనిస్టు ఎమ్మెల్యేలు ఉన్న రాష్ట్రానికి ఈ పరిస్థితి వచ్చి ఉండేది కాదన్నారు. అసెంబ్లీలో రాష్ట్ర సమస్యలు గాలికొదిలేసి వ్యక్తిగత దూషణలతో కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి పర్వతరెడ్డి చంద్రశేఖర్ మాట్లాడుతూ సెప్టెంబర్ 8న తిరుపతిలో జరుగు బహిరంగ సభలకు అత్యధిక సంఖ్యలో పాల్గొని సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి దామా అంకయ్య అధ్యక్షత వహించారు. తొలుత ఎసివి గ్రౌండ్ వద్దకు చేరుకున్న బస్సు యాత్రకు సిపిఐ నాయకులు ప్రజలు ఘన స్వాగతం పలికారు. అక్కడి నుంచి టౌన్ హాల్ వరకు ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంకయ్య, ఎం.ఎల్ నారాయణ పాల్గొన్నారు.



హాజరైన శ్రేణులు

జగనన్న కాలనీ నిర్మాణ పనులు వేగవంతం

ప్రజాశక్తి-నెల్లూరు జగనన్న కాలనీలో ఇళ్ళు నిర్మాణ పనులను వేగవంతం చేసేందుకు అవసరమైన మేరకు అదనపు కార్మికులను నియమించుకుని, నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని హౌసింగ్ విభాగం అధికారులను నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ ఆదేశించారు. జగనన్న కాలనీల నిర్మాణ పనుల పురోగతిపై హౌసింగ్ విభాగం, ఎపిఎస్‌పిడిసిఎల్, నగర పాలక సంస్థ అధికారులతో స్థానిక వెంకటేశ్వరపురంలోని లే అవుట్ ను కమిషనర్ మంగళవారం పరిశీలించారు. హౌసింగ్ కార్పొరేషన్ ఈ.ఈ, డి.ఈ, ఇంజనీరింగ్ విభాగం అధికారులు పాల్గొన్నారు.

పారిశుధ్య పనులు పర్యవేక్షణ

నెల్లూరు క్లీన్ ఆంధ్రప్రదేశ్ కార్యాచరణలో భాగంగా నగర పాలక సంస్థ ప్రజారోగ్య విభాగం నిర్వహిస్తున్న పారిశుధ్య నిర్వహణకు ప్రజలంతా తోడ్పడాలని, జనావాసాల మధ్య ఉన్న ఖాళీ ప్లాట్లను క్రమం తప్పకుండా వాటి యజమానులు శుభ్రం చేసుకుంటూ ప్రజల అనారోగ్యాలకు గురికాకుండా సహకరించాలని కమిషనర్ కమిషనర్ వికాస్ మర్మత్ సూచించారు. పారిశుధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా 15 వ డివిజన్ లోని అన్నపూర్ణ అపార్ట్మెంట్స్, బాలాజీ నగర్ మెయిన్ రోడ్డు, ఏ.సి నగర్ మెయిన్ రోడ్డు, గౌడ్ హాస్టల్ సెంటర్, రాంజీ నగర్, విల్లర్స్ పార్కు ప్రాంతాల్లో జరుగుతున్న చెత్త సేకరణ పనులను కమిషనర్ మంగళవారం పర్యవేక్షించారు. నగర పాలక సంస్థ ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ, సూపర్వైజర్లు, శానిటేషన్ ఇన్స్పెక్టర్లు ఉన్నారు.

'ఆక్స్‌ఫర్డ్'లో ఆటల పోటీలు

ప్రజాశక్తి-కందుకూరు : నేషనల్ స్పోర్ట్స్ డే సందర్భంగా కందుకూరు బికిడి ఆక్స్‌ఫర్డ్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక పామూరు రోడ్ లో స్కూల్ స్పోర్ట్స్ క్యాంపస్ లో విద్యార్థినివిద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కందుకూరు డిఎస్పి ఎ.రామచంద్ర పాల్గొన్నారు. విద్యార్థులకు మోటివేషన్ స్పీచ్ ఇచ్చి గేమ్స్ విజేతలకు బహుమతులు అందజేశారు. విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు, కరస్పాండెంట్ ఐ.జి వెంకటేశ్వర్లు, డైరెక్టర్ బాల భాస్కరరావు, నరేంద్ర,స్కూల్ ప్రిన్సిపాల్ మల్లికార్జున పాల్గొన్నారు.

మహిళా అభ్యున్నతికి కృషి

అదాని కృష్ణపట్నం సిఇఒ జిజె రావు వెల్లడి

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

మహిళల అభ్యున్నతికి అదాని కష్ణపట్నం పోర్టు కషి చేస్తుందని పోర్ట్ సీఈఓ జి జె రావు వెల్లడించారు మంగళవారం ఉదయం అదాని కష్ణపట్నం పోర్ట్ లో ఎంప్లాయ్ వాలంటరీ ప్రోగ్రాం లో భాగంగా పోర్టు ప్రభావిత గ్రామాల్లోని న 101 మంది నిరుపేద మహిళలను గుర్తించి వారికి ఉచితంగా వంట సామాగ్రిలను సిఇఒ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. సి ఈ ఓ మాట్లాడుతూ పోర్టు ఉద్యోగులు స్వచ్ఛందంగా వారి స్వంత నిధులతో నిరుపేద మహిళలకు సాయం అందించడం ఎంతో అభినందనీయమన్నారు. అలాగే అదాని కష్ణపట్నం పోర్టు మహిళలకు వారు అభివద్ధికి నిరంతరం కషి చేస్తుందని ఈ సందర్భంగా తెలిపారు. పోర్ట్ ప్రభావిత గ్రామాల మహిళా ఆర్థికాభివద్ధి కి అదాని ఫౌండేషన్ ద్వార అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన వివరించారు. అలాగే గతంలో అదాని విద్యామందిర్ లో 10 తరగతి వరకు విద్యను అభ్యసించి ఫౌండేషన్ సహాయ సహకారాలుతో ఇంటర్ పూర్తి చేసి ఇటీవల మెడిసిన్ సీటు సాధించిన ఆర్ అండ్ ఆర్ కాలనీ కి చెందిన కె .వినీత ను సీఈఓ ప్రత్యేకంగా అభినందిం సత్కరించారు. అదాని విద్యా మందిర్ ,అదాని వరల్డ్ స్కూల్ విద్యార్థులకు ప్రోత్సాహకాలను అందజేశారు. సి ఓ ఓ సంజయ్ కొత్త అడ్మిన్ హెడ్ గణేష్ శర్మ , కార్పొరేట్ అఫైర్స్ హెడ్ గంటా వేణుగోపాల్, రాజేష్ రంజన్, సత్యనారాయణ, శ్రీనివాసరావు, వివిధ విభాగాల హెచ్ డి లు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ వైద్యశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి

ప్రజాశక్తి-నెల్లూరు :ఆత్మకూరు నియోజకవర్గంలో ప్రజలకు సేవలందిస్తున్న ప్రభుత్వ ఆస్పత్రులలో అవసరమైన మౌళిక వసతులపై వైద్యాధికారులు, వైద్య సిబ్బంది ప్రధానంగా దష్టి సారించాలని, ప్రజలకు నిరంతరం ప్రభుత్వ వైద్యశాలల్లో సేవలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక డైకాస్‌రోడ్డు ప్రాంతంలోని మేకపాటి విక్రమ్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం. పెంచలయ్య, డిసిహెచ్ యస్ రమేష్ నాథ్, ఆరోగ్యశ్రీ కో ఆర్డినేటర్ చంద్రశేఖర్, నియోజకవర్గ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులతో ప్రత్యేకంగా సమీక్ష సమావేశం నిర్వహించారు. శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి ఆత్మకూరు నియోజకవర్గంలోని జిల్లా ప్రభుత్వ వైద్యశాలల్లో అవసరమైన మౌళిక సదుపాయాల గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ద్వారా మంజూరు కావాల్సిన ఆరోగ్య పరికరాల, వైద్యసామాగ్రి, అభివద్ధి పనుల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ వైద్యశాలలకు అవసరమైన వైద్యసామాగ్రి, ఇతర అభివద్ధి పనులు ప్రభుత్వం తరపున మంజూరు కావాల్సిన మేరకు నివేదికలు అందచేయాలని, మిగిలినవి ఆత్మకూరు డెవలప్ మెంట్ ఫోరం సహకారంతో సమకూరుస్తామన్నారు.

ఓటరు జాబితాపై సమీక్ష

ప్రజాశక్తి-కందుకూరు :ప్రత్యేక సంక్షిప్త సవరణ (ఎస్ఎస్ఆర్)-2024లో భాగంగా పెండింగ్‌లో ఉన్న ఓటరు క్లెయిమ్‌లను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ ఎం హరి నారాయణన్, సహాయ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారుల ఆదేశించారు. మంగళ వారం కందుకూరు సబ్ కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో కలెక్టర్ ఎం హరి నారాయణన్, సబ్ కలెక్టర్ ఎస్. ఎస్. శోభికతో కలిసి ఎఈఆర్ఒలతో సమావేశం నిర్వహించారు. ఓటర్ల జాబితాపై ఇంటింటి సర్వేలో సేకరించిన ఫామ్స్ పై సమీక్షించారు. మునిసిపల్ కమిషనర్ మనోహర్ ఉన్నారు.



తరలిన సిపిఐ కార్యకర్తలు

ప్రజాశక్తి-కందుకూరు :సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకష్ణ ఆధ్వర్యంలో సాగుతున్న బస్సు యాత్ర మంగళవారం నెల్లూరుకు చేరుకుంది. ఈ నేపథ్యంలో కందుకూరు నుంచి మంగళవారం నెల్లూరు నగరానికి ఆ పార్టీ కార్యకర్తలు తరలి వెళ్లారు. స్థానిక సిపిఐ కార్యాలయం నుంచి సిపిఐ నాయకులు తరలివెళ్లారు.

కరపత్రం ఆవిష్కరణ

ప్రజాశక్తి-కందుకూరు :స్థానిక తహశీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో ఒంగోలు ఎన్.టి. ఆర్ కళాపరిషత్ ఆడిటోరియంలో జరిగే గద్దర్ సాంస్కృతిక సంస్మరణ సభ కరపత్రాన్ని సీనియర్ దళిత నాయకులు, విశ్రాంత బ్యాంకు ఉద్యోగి పాలేటి కోటేశ్వరరావు మంగళవారం ఆవిష్కరించారు. గద్దర్ సేవలను కొనియాడారు. జస్టిస్ సినీనటులు అల్లావుద్దీన్, సీనియర్ దళిత నాయకులు చనమాల వెంకటేశ్వర్లు మాట్లాడారు. ఎస్ సుధాకర్,వడ్డెర సంఘ రాష్ట్ర నాయకులు కుంచాల సుబ్బారావు, ఎం.ఆర్. పి.ఎస్ నాయకులు ముప్పవరపు రమేష్, మైనారిటీ విభాగ రాష్ట్ర నాయకులు మొగలబేగ్ గాంధీ, వాల్మీకి సంఘ నేతలు జి.నరసింహ రావు పాల్గొన్నారు.

'గడప గడపకు మన ప్రభుత్వం'

ప్రజాశక్తి -గుడ్లూరు : గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కారం చేయడానికి గడప గడపకి మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టారని ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని దప్పులంపాడు గ్రామంలో గడపగడపకి మన ప్రభుత్వ కార్యక్రమాన్ని ఎంఎల్ఎ మంగళవారం నిర్వహించారు. గత నాలుగేళ్లుగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు రాజకీయాలకి అతీతంగా అన్ని వర్గాల ప్రజలకి అందే విధంగా చర్యలు తీసుకోనున్నట్లు ఎంఎల్ఎ తెలిపారు. భూ సమస్యలు పరిష్కారం చేసి రైతులు మధ్య వివాదాల లేకుండా చూడటమే భూమి రీ సర్వే లక్ష్యమన్నారు. తహశీల్దార్ సూర్యనారాయణ సింగు, ఎంపిడిఒ చంద్రసేన్ ఉన్నారు.

రాపూరు : మండలంలోని సిద్దవరం సచివాలయం -పరిధిలోని కోటురుపాడు, బండేపల్లి, సిద్దవరం బీసీ కాలనీ లో గడప గడప కు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. నేదురుమలి రాంకుమార్ రెడ్డికి స్థానికులు స్వాగతం పలికారు.

మట్టి తరలింపుపై ఫిర్యాదు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

మఠానికి సంబంధించిన మట్టి అక్రమ తరలింపుపై గ్రామస్థులు అధికారులకు ఫిర్యాదు చేశారు. వి. తోటపల్లిగూడూరు మండలం వెంకన్నపాలెం గ్రామంలోని ధర్మతోపు మఠం స్థలం తరలింపుపై తహశీల్దార్‌కు ఫిర్యాదు చేశారు.

ఇసుక దోపిడీని అరికట్టాలి : టిడిపి

ప్రజాశక్తి -వెంకటాచలం :ఇసుక దోపిడీ పాలసీ పోవాలంటే టిడిపి ఆద రించాలని టిడిపి మండల మండల అధ్యక్షులు గుమ్మడి రాజా యాదవ్ పేర్కొ న్నారు. టిడిపి పిలుపుమేరకు రెండో రోజైన మంగళవారం టిడిపి ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్, తహశీల్దార్ కార్యాలయాల్లో ఇసుక దోపిడిపై ఫిర్యాదు చేశారు. టిడిపి ఉపాధ్యక్షులు చల్లా నాగార్జున్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వల్లూరు రమేష్ నాయుడు ఉన్నారు.

రాపూరులో ఎన్‌టిఆర్ అన్న క్యాంటీన్

రాపూరు : రాపూరు మండల కేంద్రం లోని జాతీయ రహదారి పక్కన ఆటోస్టాండ్ వద్ద గత 26 రోజులుగా ఎన్‌టిఆర్ అన్న క్యాంటీన్ కొనసా గుతోంది. ఈ క్యాంటీన్ ని టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పేద ప్రజల ఆకలి తీర్చేందుకు కురుగొండ్ల రామకష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వెంకటగిరి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కురుగొండ్ల రామకష్ణ తన సొంత నిధులతో నిర్వహిస్తున్నారు.

'ఉపాధి' పనులు తనిఖీ

పొదలకూరు : మండలంలోని చిట్టేపల్లి, ఇనుకుర్తి గ్రామాల్లో ఉపాధి హామీ పనులను మంగళవారం ఢిల్లీ కేంద్ర బందం తనిఖీ చేసింది. ఈ సందర్భంగా సెక్రటరీ సంజయ్ కుమార్, జిఒఐ రుచి సిన్హా ,ప్రాజెక్ట్ ఆఫీసర్ జాగతి రామ్ బందం తొలుతగా చిట్టేపల్లి క్రాస్ రోడ్డు వద్ద రోడ్డుకు ఇరువైపుల నాటిన చెట్లను పరిశీలించి ఎవరూ ఈ పనులను చేశారని ఆరా తీశారు.వాటికి సంబధించిన ఎమ్ బుక్ లను పరిశీలించారు. జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ వెంకటరావు, అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సుజాత, ఎపిడి శ్రీహరి, పొదలకూరు ఎంపిడిఒ నగేష్ కుమారి, ఎన్‌ఆర్‌ఈజిసి ఎపిఒ మధుసూదన్ రావు ఉన్నారు.


తెలుగు భాషకు పూర్వ వైభవం తేవాలి

ఘనంగా గిడుగు రామ్మూర్తి జయంతి వేడుకలు



మాట్లాడుతున్న కవి ఈతకోట సుబ్బారావు

ప్రజాశక్తి - నెల్లూరు సిటీ : పరాయి భాషా మోజులో మాతృభాషను మరిచిపోతున్నారని రోజురోజుకు తెలుగు భాష దూరమయ్యే ప్రమాదంలో పడిపోతుందని ఆ భాషకు వెలుగు నింపి పూర్వవైభవం తెచ్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కవి రచయిత సంపాదకులు ఈతకోట సుబ్బారావు పేర్కొన్నారు. గిడుగు వెంకట రామమూర్తి జయంతి సందర్భంగా డాక్టర్ జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో ఆయన అధ్యక్షతన మంగళవారం తెలుగు భాష దినోత్సవం ఘనంగా జరిగింది. సందర్భంగా ఆయనతోపాటు సర్వోదయ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ కాళిదాసు పురుషోత్తం మాట్లాడారు. తెలుగు జాతి కందుకూరి, గురజాడ, గిడుగు వంటి మహా నేతలను మరువకూడదని పురుషోత్తం తెలిపారు. ఆనాటి మహనీయుల త్యాగాలను మరచిపోకూడదని వారందరినీ గుర్తించుకొని తెలుగు భాషలు



ఉలవపాడులో..

బతికించుకోవాలని జెఎస్ ట్రస్ట్ చైర్మన్ చంద్ర రాజగోపాల్ పేర్కొన్నారు. సాహితీ స్రవంతి జిల్లా కార్యదర్శి పి. గోపీనాథ్, తెలుగు భాషోద్యమ సమితి బాధ్యులు కామయ్య, జెట్టి శేషారెడ్డి ట్రస్టు మేనేజర్ జయరామిరెడ్డి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఉలవపాడు : జి.వి.ఎస్.ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఉలవపాడులో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. లక్ష్మీ సుధారాణి అధ్యక్షతన వ్యవహార భాషోద్యమ పితామహుడు గిడుగు వేంకట రామ్మూర్తి పంతులు జయంతి సందర్భంగా తెలుగు భాషా దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. తెలుగు అధ్యాపకుడు వై సుధాకర్ బాబు మాట్లాడారు.

'టిఆర్ఆర్'లో

ప్రజాశక్తి-కందుకూరు :కందుకూరు టి.ఆర్ .ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు విభాగం ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నరేంద్ర ఏడుకొండలు మాట్లాడుతూ మన తెలుగు భాషను నిర్లక్ష్యం చేసినట్లయితే భాష కనుమ రుగయ్యే ప్రమాదం ఉందని అట్టి పరిస్థితులు రాకుండా ఉండాలంటే తెలుగు భాషని ఆదరించాలన్నారు.అవసరార్థం ఎన్ని భాషలు నేర్చుకున్నా నిత్య వ్యవహారాల్లో మాత్రం తెలుగువారు వీలైనంత వరకు తెలుగు భాషలో మాత్రమే మాట్లాడే ప్రయత్నం చేయాలని తెలియజేశారు.ఐ క్యు ఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ పి. రాజగోపాల్ బాబు మాట్లాలారు.

పొదలకూరు : ప్రపంచ భాషల్లోకెల్లా తెలుగు భాషా మహోన్నతమైనదని స్థానిక శ్రీ గాయత్రి విద్యామందిర్ కరస్పాండెంట్ చైతన్య కుమార్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వ్యవహారిక భాషోద్యమ పితామహుడు గిడుగు రామమూర్తి జయంతి సందర్భంగా పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ చంద్రబాబు, ఏడుకొండలు ఉన్నారు.

నెల్లూరు :తెలుగుభాషను సరళీకతం చేసి వ్యావాహారిక భాషగా తీర్చిదిద్దేందుకు అవిరళ కషి చేసిన మహనీయుడు గిడుగు రామ్మూర్తి పంతులని జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కె సదారావు కొనియాడారు. తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని కలెక్టరేట్లోని జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గిడుగు రామ్మూర్తి పంతులు చిత్రపటానికి కార్యాలయ సిబ్బంది పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

డికె కళాశాలలో :తెలుగు భాషాదినోత్సవ వేడుకలు నగరంలోని దొడ్ల కౌసల్యమ్మ ప్రభుత్వ మహిళా కళాశాలలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో తెలుగు అధ్యాపకులు డా.కె కరుణశ్రీ అతిథులను ఆహ్వానించి అనంతరం ప్రారంభోపన్యాసం చేశారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా. ఎ.వి. రమణ రావు గిడుగు రామ్మూర్తిగారి వ్యవహార భాషా ఉద్యమ కషిని విద్యార్థులకు వివరించారు. మనం ఏ ఇతర భాష నేర్చుకోవాలన్నా మాతభాషపై మంచిపట్టు ఉండాలన్నారు. . కార్యక్రమ సమన్వయకర్త, ఐక్యూఎసి కో ఆర్డినేటర్ డా. పి.ఎం.వి. ప్రసాద్ మాట్లాడుతూ తెలుగు భాషా ప్రాధాన్యతను, తన చిన్నతనంలో తన తల్లి వద్ద నేర్చుకున్న వ్యాకరణ పద్యాలను విద్యార్థులకు వివరించి తెలుగు భాషను పరిరక్షించుకోవాల్సిన అవసరం విద్యార్థులపైన ఉందన్నారు. ముఖ్య వక్తగా వ్యవహరించిన జిల్లా క్షేత్ర ప్రచార అధికారి అయిన పి నాగసాయి సూరి మాట్లాడుతూ మాత భాషలోని పలుకుబడులు, సంకీర్తనలు, పద్యాలు తెలుగు భాషలోని మాధుర్యాన్ని తెలియ జేస్తాయని, తెలుగు భాషలోని సౌందర్యం ఇక మరే ఇతర భాషల్లోనూ లేదన్నారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన డిప్యూటీ డైరెక్టర్ ఐఅండ్‌పిఆర్ కె. సదారావు సీనియర్ జర్నలిస్టు జయప్రకాష్ అర్థశాస్త్రాధ్యాపకులైన డా.వి. చెంచురామయ్య డా. కె. వి. సత్యనారాయణ మాట్లాడారు.

ఉపరవాణా కమిషనర్ కార్యాలయంలో..

స్థానిక ఉప రవాణా కమిషనర్ వారి కార్యాలయంలో గిడుగు వెంకట రామమూర్తి జయంతి ఉత్సవాల కార్యక్రమంలో భాగంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఉపరవాణ కమిషనర్ శ్రీ చందర్ మాట్లాడారు.



నెల్లూరులో...

'ప్రకాశంలో' వర్క్‌షాప్

ప్రజాశక్తి-కందుకూరు : ఎం.కోర్ ప్రయివేట్ లిమిటెడ్, బెంగళూరుకు చెందిన ప్రసిద్ధ సంస్థ ప్రకాశం ఇంజినీరింగ్ కాలేజ్ కోర్ బ్రాంచ్ అయిన ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ విద్యార్థులకు నిర్వహిస్తున్న పి.ఎల్.సి వర్క్ షాప్‌లో కాలేజీ కరస్పాండెంట్ కంచర్ల రామయ్య మాట్లాడుతూ భారతదేశంలో ఉత్పత్తులను ఉత్పత్తి చేసి దేశాభివద్ధి కోసం పాటుపడే కోర్ ఇంజనీరింగ్‌లో విద్యను అభ్యసిస్తునందుకు విద్యార్థులు గర్వపడాలన్నారు. కోర్ ఇంజనీరింగ్‌పై ఆసక్తి పెరిగేలా తమ కాలేజీ క్యాంపస్ లో 2.5ఎండబ్ల్యూ సామర్థ్యంతో విండ్ , సోలార్ పవర్ ప్లాంట్ ను స్థాపించడం, అధునాత ఇండస్ట్రియల్ కోర్సుల మీద పట్టు సాధించేలా వర్క్ షాప్ లు నిర్వహించడం,కోర్ కంపెనీస్ లో ఉద్యోగాలను పొందేలా ప్రణాళిక రూపొందించడం తమ కాలేజీ ప్రత్యేకత అన్నారు. పెద్ద పరిశ్రమలలో మోటార్ల కార్యాచరణ, దిశ, వేగం , టార్క్ నియంత్రణ కోసం సంకేతాలను అందించే అధునాత ప్రోగ్రామబుల్ లాజిక్ కంట్రోలర్ పై విద్యార్థులు పట్టు సాధించడం కోసం కాలేజి ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ నిర్వహిస్తున్న ఈ వర్క్ షాప్ మరియు సర్టిఫికేషన్ ప్రోగ్రాం ద్వారా పవర్ గ్రిడ్, ఏ.బి.బి, ష్నైడర్, హిటాచి, ఒమ్రాన్, సిమెన్స్ లాంటి మల్టీనేషనల్ కంపెనీస్ లో ఉద్యోగాలు కల్పించేలా ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ తో ఒప్పందం కుదుర్చుకున్నట్టు, అలాగే విద్యార్థులు ఈ వర్క్ షాపును పూర్తిగా వినియోగించుకోవాలని యం.కోర్ సంస్థ అధినేత యు.వి సాయి శ్రీనివాస్ ఆశాభావం వ్యక్తపరిచారు.ప్రకాశం విద్యార్థులు అకడమిక్స్ సమర్థత లక్ష్యాలను పూర్తి చేయడంతోపాటు, తమ కంపెనీ ప్రాంగణ ఎంపికలకు కూడా ఏక కాలం లో సిద్ధమయ్యాయన్నారు. సాఫ్టువేర్ పరిశ్రమ రంగానికి ధీటుగా తమ ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, సివిల్, మెకానికల్ విద్యార్థులకు తగిన నైపుణ్యాలను అందించి కోర్ కంపెనీస్ లో ఉద్యోగాలు పొందాలనే తమ కాలేజీ కరస్పాండెంట్ రామయ్య కలని సాకారం చేసేలా ప్రణాళికను అమలుపరిచి సత్ఫలితాలను పొందుతామనే ధీమాని కాలేజ్ అకాడమిక్ ఇంచార్జ్ ఎస్.ఎన్ మీరావాలి వ్యక్తపరిచారు. మీరావలి తో పాటు యం.కోర్ టెక్నికల్ ట్రైనర్ లక్ష్మణ్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ సీనియర్ అసోసియేట్ ప్రొఫెసర్లు జే. అల్లా బాగాష్, షేక్ ఆరిఫ్, పి.ఎం రూప, పి. ఏడుకొండలు, మీరా షరీఫ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కంచర్ల రామయ్య

మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

ప్రజాశక్తి-కందుకూరు :ఉన్నతాధికారుల ఆదేశాలు ప్రకారం కందుకూరు ఎస్ఇబి స్టేషన్ వారి ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల నివారణలో భాగంగా పట్టణంలోని "కేంద్రియ విద్యాలయం లోఅవగాహనా కార్యక్రమం మంగళవారం జరిగింది. కార్యక్రమంలో స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అధికారులతో పాటు స్థానిక కందుకూరు టౌన్ పోలీస్ స్టేషన్ వారు, ప్రభుత్వ వైద్యఅధికారి ఎం. డి. షాజుద్దీన్ , కేంద్రియ విద్యాలయ ప్రిన్సిపాల్‌షేర్ సింగ్ , కళాశాల విద్యార్థులు అధ్యాపక, అధ్యాపకేతర బందం పాల్గొన్నారు. కందుకూరు ఎస్ఇబి ఇన్స్పెక్టర్ డి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అందరు గంజాయి తదితర మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని,ఉండాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్, ఎస్ఇబి ఇన్‌స్పెక్టర్ డి. వెంకటేశ్వర్లు మాట్లాడారు. ఎస్ఇబి కానిస్టేబుల్స్ .ఎస్. కె. పోలీస్ బాషా ,బి.వి. సుబ్బయ్య పాల్గొన్నారు.

'ప్రకాశం'లో రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-కందుకూరు :ఒంగోలు ప్రభుత్వ జనరల్ వైద్యశాల మంగళవారం ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో 56 యూనిట్ల రక్తం సేకరించినట్లు బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పిఅర్ మనహేష్ వెల్లడించారు. రక్తనిల్వలు తగ్గిన తరుణంలో పెద్ద ఎత్తున ప్రకాశం విద్యార్థులు చేసిన రక్తదానం ఎనలేనిదిగా ఆయన అభివర్ణించారు. బ్లడ్ బ్యాంక్ కౌన్సిలర్ జి. సుధ మాట్లాడుతూ ఒక్కో రక్తపు బొట్టు అమత ధారగా పేర్కొన్నారు. చిన్న వయసులో విద్యార్థినీ విద్యార్థులు భారీ సంఖ్యలో రక్తదానం చేసి ప్రాణదాతలయ్యారని సుధ ప్రశంసించారు. నేషనల్ స్పోర్ట్స్ డే సందర్భంగా ప్రకాశం ఎన్‌సిసి,ఎన్ఎస్ఎస్ విభాగాల వారు రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.కరెస్పాండెంట్ కంచర్ల రామయ్య మాట్లాడుతూ రక్తదానం చేసిన విద్యార్థులు సంజీవని పర్వత మొక్కలుగా అభివర్ణించారు. వారి సేవా తత్పరతను ప్రశంసిస్తూ, భవిష్యత్తులో ఇంకా ఎక్కువమంది రక్తదానం చేయాలని ఉద్బోధించారు. ఖ్యాతి గడించారని కాలేజి సాంకేతిక (టెక్నికల్) డైరెక్టరు డాక్టర్ కె. విజయ శ్రీనివాస్ ప్రసంసించారు.ఎన్‌సిసి విద్యార్థులు డి సునీల్ కుమార్ ఎస్‌కె. హయత్ భాషా , టి ప్రత్యూష , యస్‌శ్రావణి లు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రకాశం ఎఒ వి. హరి బాబు, యస్‌యం మీరావలి, యన్ఎస్ఎస్ ఆఫీసరు పి ఏడుకొండలు ఉన్నారు.



వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-ఉలవపాడు :ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని కోరుతూ ఈనెల 30వ తేదీ నుండి సెప్టెంబర్ 4 వరకు ప్రజా సమస్యలపై సమరభేరి కార్యక్రమం నిర్వహి స్తున్నట్లు ఆ పార్టీ ఉలవపాడు మండల కార్యదర్శి జివిబి కుమార్ పేర్కొన్నారు. మంగళవారం ఆ పార్టీ మండల నాయకులతో కలిసి ఆయన సమరభేరి గోడ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఉలవపాడు, కరేడు,ఆత్మకూరు, మన్నేటికోట పంచాయతీల పరిధిలో ఇంటింటికి కరపత్రం ఇచ్చి ప్రజల సమస్యలను తెలుసుకొని ,వాటి పరిష్కారానికి కషి చేయనున్నట్లు ఆ పార్టీ నాయకులు తెలిపారు. ఆవిష్కరణలో సిపిఎం ఉలవపాడు మండల కమిటీ నాయకులు ఎస్.డి.గౌస్ భాషా, కొమరగిరి వెంకటేశ్వర్లు, కే.శేషమ్మ, ఎస్ డి జహీర్,ఈసం. రమణయ్య ఉన్నారు.

సిఎం సహాయ నిధి చెక్కులు అందజేత

ప్రజాశక్తి-కందుకూరు : సిఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం లాంటిదని ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక వైసిపి కార్యాలయంలో గుడ్లూరు మండలం తెట్టుకు చెందిన చెందిన షేక్. ఆరీఫ్ రూ 2.40 లక్షల చెక్కును పంపిణీ చేశారు. ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలో ప్రజా సంక్షేమం కోసం అనేక అభివద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఎంతోమంది పేదలకు నాణ్యమైన వైద్యం అందించి ఆదుకుంటున్నట్లు చెప్పారు. గుడ్లూరు నాయకులు షేక్. రషీద్, బిల్లా రమణయ్య ఉన్నారు.



లారీ డ్రైవర్ దుర్మరణం

-గుడ్లూరు : మైసూర్ నుంచి విజయవాడ వెళ్తున్న మోటారు సైకిళ్ళ లోడు పార్సల్ లోడు లారీ గుడ్లూరు మండలం మోచర్ల దగ్గర జాతీయ రహదారి పక్కనే ఉన్న చెట్టును ఢీకొట్టింది. ఈ ఘటనలో రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన లారీ డ్రైవర్ సమీర్ (43) దుర్మరణం చెందిన సంఘటన మంగళవారం జరిగింది. ప్రమాదంలో డ్రైవరు అక్కడికక్కడే దుర్మరణం చెందడంతో సమాచారం అందుకున్న గుడ్లూరు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని లారీ డ్రైవర్ శవాన్ని స్వాధీనం చేసుకొని పోస్టుమార్టం కోసం కందుకూరు ఏరియా వైశాలికి తరలించారు. నిద్ర మత్తుతో లారీని నడపడంతో లారీ అదుపుతప్పి పక్కనే ఉన్న చెట్టు గుద్దు కొనడంతో ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

న్యాయ విజ్ఞాన సదస్సు



ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా కావలి మండల లోక్ అదాలత్ లీగల్ ఎయిడ్ మెంబర్ నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఐ.సాయి ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై, అక్కడ ఉన్న బాలికలకు కొన్ని చట్టాలను వివరించారు. అలాగే సమాజంలో చెడు ప్రభావాలను విడిచి మంచిగా మెలగాలని తెలిపారు. 12సంవత్సరాల లోపు పిల్లలు అందరూ పాఠశాలలకు వెళ్లి చదువుకోవాలన్నారు. అలాగే పాఠశాల స్థాయి నుంచి క్రమశిక్షణ కలిగి బాగా చదువుకుని మంచి ఉద్యోగాలు పొంది సామాజిక స్పృహ కలిగి ఉండాలని సాయి ప్రసాద్ తెలిపారు. అలాగే గుడ్ టచ్ - బ్యాడ్ టచ్ అనే అంశంపై అవగాహన కలిగి చెడ్డ వారికి దూరంగా మంచి వారికి దగ్గర గావుండి మంచి ప్రవర్తన కలిగి ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ మెంబర్, న్యాయవాది ఐ.సాయి ప్రసాద్, మహిళా న్యాయవాది జి.మనోరమ, ప్రిన్సిపాల్, ఎ.ఎం.వి.శేషమ్మ, ఉపాధ్యాయులు ఎన్.రామ్మోహన్ రావు, వి.వి.ప్రసాద్ రావు, మాలకొండయ్య, హరి కుమార్, ఇంతియాజ్, లక్ష్మీ శ్రీ, లకోటేశ్వరి, విజయ లక్ష్మి, బాలకుమారి, చాయాకుమారి, రాణి, మహేశ్వరి, కెఎస్.కుమారి, బాలికలు పాల్గొన్నారు.

రామిరెడ్డికి ఘన స్వాగతం



ప్రజాశక్తి-కావలి

"గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమంలో భాగంగా 173వ రోజు మంగళవారం 1వ వార్డు మద్దూరుపాడులో పాల్గొన్న ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డికి శాలువాలు కప్పి, పూల మాలలు వేసి, అయన నడచినంత దూరం పూల వర్షం కురిపించి, ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గత 4 సంవత్సరాలలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాల గురించి ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి ఇంటి ఇంటికి తిరిగి ప్రజలకు వివరించారు. వృద్ధులను గౌరవిస్తూ, గృహస్తులను అభిమానంగా పలుకరిస్తూ, చంకలో బిడ్డలను అతి లాఘవంగా చేతుల్లోకి తీసుకుంటూ, ప్రతి ఒక్కరి అభిమానం పొందుతూ రామిరెడ్డి కార్యక్రమం సాగింది. కార్యక్రమంలో వార్డు వైసిపి ఇన్‌ఛార్జి పి.వేణుగోపాల్, రమణమ్మ దంపతులు, పులి చక్రపాణి, పులిరజిని దంపతులు, వైసిపి నాయకులు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి, కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి, అమరా వేదగిరి సుబ్బరాయుడు గుప్తా, తిరివీధి ప్రసాద్, కుందుర్తి శ్రీనివాసులు, నాగేశ్వరమ్మ, షాహుల్ హమీద్, కనుపర్తి రాజశేఖర్, కుందుర్తి కామయ్య, మాకన వెంకయ్య, స్కైలాబ్ రావు, గుర్రం వెంకటేశ్వర్లు (జి.వి.), పేరం వెంకటేశ్వర్లు, పరుసు మాల్యాద్రి, మున్సిపల్ కమిషనర్ కిరణ్, మెప్మా, సచివాలయ, పోలీసు సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.

బిఎల్‌ఎలు ఉండేలా చూసుకోవాలి



ప్రజాశక్తి-ఉదయగిరి

బిఎల్‌ఒల వెంట బిఎల్‌ఎలు తిరిగేలా రాజకీయ పార్టీల ప్రతినిధులు చూసుకోవాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారిని సువర్ణమ్మ సివిల్ సప్లై విజిలెన్స్ డిప్యూటీ కలెక్టర్ ఎం.వి సుధాకర్‌లు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఓటర్ల జాబితాపై ఎఇఆర్‌ఒలు పర్యవేక్షకులు అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఉదయగిరి నియోజకవర్గంలో చేపడుతున్న ఇంటింటా ఓటర్ల జాబితా పరిశీలన పూర్తయిందని జాబితాలో ఎలాంటి లోపాలు లేకుండా చర్యలు తీసుకోవాలని ఓటర్ల జాబితాపై లోపాలు ఉంటే బాధ్యులపై చర్యలు తప్పవని వారు హెచ్చరించారు. కుటుంబ సభ్యులందరూ ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండేలా చూడాలన్నారు. నియోజకవర్గంలో ఇప్పటివరకు ఫారం -6 కింద 65 85 ఫారం -7 కింద 3655 ఫారం-8 వెయ్యిండి 122 చొప్పున దరఖాస్తులు వచ్చాయన్నారు. ఈ దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నోటీసులు అందజేయాలన్నారు. ఓటర్ల జాబితాలు పక్కాగా ఉండాలని ఎలాంటి పొరపాట్లు జరిగిన చర్యలు తప్పవని హెచ్చరించారు. బిఎల్‌ఒలు ఏ బూత్‌లు సక్రమంగా సర్వే చేపట్టలేదని సర్వే పూర్తయిందని ఎలా చెబుతారని తెలిపారు. ఉదయగిరి దుత్తలూరు మండలాల టిడిపి నాయకులు ప్రశ్నించారు. ఈ విషయంపై గతంలో కూడా చర్చకు వచ్చిందని ఎఇఆర్‌ఒలతో సమీక్షించాలని పలు సూచనలు చేశారు. తహశీల్దార్ జగదీష్ బాబు, తహశీల్దార్లు, పర్యవేక్షకులు, రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

సచివాలయంలో ఎంపిడిఒ తనిఖీ



ప్రజాశక్తి-వరికుంటపాడు


మండలంలోని తూర్పు బోయమడుగుల సచివాలయంలో మంగళవారం ఎంపిడిఒ శ్రీదేవి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అన్ని రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం ద్వారా అందే పథకాలు ప్రతి ఒక్కరికీ సక్రమంగా అందేలా చూడాలని, ఐదుగురు బలహీన వర్గాల వారే ఎక్కువగా సంక్షేమ పథకాలు అభివృద్ధి పథకాల కోసం అర్హులుగా ఉంటారని అలాంటివారిని అలసత్వం చూపకుండా మనసార్థి సేవ చేయాలని ఆమె పేర్కొన్నారు. అనంతరం ప్రాథమికోన్నత పాఠశాలలో నాటిన మొక్కలను పరిశీలించి ఆమె కొన్ని మొక్కలకు నాటి నీరు పోశారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



'కృష్ణ చైతన్య' యూనివర్సిటీ ఫస్ట్

ప్రజాశక్తి-నెల్లూరు

విక్రమ్ సింహపురి యూనివర్సిటీ విడుదల చేసిన 5వ సెమిస్టర్ ఫలితాల్లో కృష్ణచైతన్య కళాశాల విద్యార్థులు అన్ని కోర్సుల్లోనూ గ్రూపుల్లోనూ యూనివర్సిటీ టాప్ మార్కులు సాధించి విజయదుందుభి మోగించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఆర్ వి కృష్ణారెడ్డి, పి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ తమ విద్యార్థులు బిఎస్‌సి, బీకాం, బిబిఎ, బిసిఎ, గ్రూపుల్లో 5వ సెమిస్టర్ యూనివర్సిటీ టాప్ మార్కులు సాధించారని తెలియజేశారు. ఎప్పటికప్పుడు విద్యార్థులకు సాంకేతికపరమైన అంశాలను వివరిస్తూ నిరంతరం పర్యవేక్షణతో ఇంతటి ఘన విజయాలను సొంతం చేసుకోగలిగామని ఆనందం వ్యక్తం చేశారు.



విజేతలకు బహుమతులు ప్రదానం

ప్రజాశక్తి-నెల్లూరు

అంతర్జాతీయ క్రీడా దినోత్సవం, తెలుగు భాష దినోత్సవం సందర్భంగా మంగళవారం సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర ఆధ్వర్యంలో మునుమూడి కెజిబివి విద్యాలయంలో ఉన్న బాలికలకు ఆటల పోటీలు నిర్వహించారు. నెల్లూరు పట్టణం నివాసులు శ్రీనివాసరావు - ఎన్ సి లలిత దంపతుల కుమారుడు జై సాయిరాం భావన్ జ్ఞాపకార్థంగా బహుమతులను అందజేశారు. చిన్నారులు తెలుగు భాష గొప్పతనం వాటి చెప్పి పాటలను ఆలపించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ వైద్యులు, సంయుక్త సేవా సంస్థ గౌరవ అధ్యక్షులు డాక్టర్. బిజివాడ రవి కుమార్, నేటి దాతలు శ్రీనివాసరావు - ఎన్ సి లలిత దంపతులు, దాత కుటుంబ సభ్యులు స్నేహా, వివిధ స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షుడు షేక్ ఖాదర్ భాషా, సంస్థ సభ్యులు ఎమ్‌విఎస్ ప్రసాద్‌రావు, కెజిబివి విద్యాలయం ప్రిన్సిపాల్ సంధ్య రాణి పాల్గొని ఆటల పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సంధ్య రాణి మాట్లాడుతూ అంతర్జాతీయ క్రీడా దినోత్సవం, తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించి మంచి బహుమతులు అందజేసిన దాతలకు ధన్యవాదాలు తెలియజేశారు.

విద్యతోనే కుటుంబాలు అభివృద్ధి

ప్రజాశక్తి-సీతారామపురం

విద్యార్థులకు మెరుగైన విద్య అందినప్పుడే వారి కుటుంబం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని ఉదయగిరి నియోజకవర్గం వైసిపి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని అయ్యవారి పల్లి పంచాయతీలో సర్పంచ్ దుర్గా ప్రసాద్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ఆయన విచ్చేశారు. ముందుగా వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం పంచాయతీలో ప్రతి ఇంటికి వెళ్లి ఆప్యాయంగా పలకరిస్తూ ప్రభుత్వం ద్వారా వారికి చేకూరిన లబ్ధి వివరాలను వివరిస్తూ బుక్‌లెట్లను పంపిణీ చేశారు. అనంతరం ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని విద్యార్థులందరికీ ప్రభుత్వ పాఠశాలల ద్వారా కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా మెరుగైన విద్యను వైసిపి ప్రభుత్వం అందిస్తుందని ప్రతి కుటుంబంలో విద్యార్థులు మెరుగైన విద్యను అభ్యసించడం వల్ల భవిష్యత్తులో వారి కుటుంబం ఆర్థికంగానూ సామాజికపరంగా ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. అర్హులైన ప్రతి



మేనిఫెస్టోను అందజేస్తున్న మేకపాటి

విద్యార్థి రాష్ట్రంలో నాణ్యమైన విద్యను పొందుతున్నారన్నారు. అదేవిధంగా ప్రతి పేద విద్యార్థిని ఆదుకునేందుకు అమ్మఒడి, విద్యా దీవెన, వసతి దీవెన వంటి అనేక పథకాలతో విద్యార్థులను విద్యార్థులు వారి తల్లిదండ్రుల ముఖాల్లో సంతోషం నింపుతున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని తెలిపారు. పార్టీలు కులమతాలు అనే తేడా చూడకుండా ప్రతి ఇంటికి నవరత్నాలే కాకుండా ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాల లబ్ధి చేకూరిందని తెలిపారు. ప్రతి ప్రభుత్వ పథకం పారదర్శకంగా సరైన సమయంలో ఎటువంటి అవధులు లేకుండా ప్రజలకు చేరిందని తద్వారా ప్రజలందరూ రాబోయే ఎన్నికలలో కూడా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకొని పథకాల అమలు కొనసాగింపునకు సిద్ధంగా ఉన్నారన్నారు. వెన్నుపోటు మోసపు రాజకీయాలకు చంద్రబాబు పెట్టింది పేరని ఎన్నికలు ఎప్పుడొచ్చినా అనేక దొంగ హామీలను విపరీతంగా ఇస్తూ గెలిచిన అనంతరం హామీలను పక్కనపెట్టి దోచుకోవడంపై మాత్రమే శ్రద్ధ చూపిస్తూ ప్రజలను అణచి వేస్తూ జన్మభూమి కమిటీల పేరుతో టిడిపి నాయకులు మాత్రమే అభివృద్ధి చెందేలా చంద్రబాబు పనిచేస్తారన్నారు. అటువంటి దుర్మార్గపు పాలనను ప్రజలు గుర్తుపెట్టుకుని వచ్చే ఎన్నికలలో చంద్రబాబు నాయుడు ఆయన దత్తపుత్రుడు పవన్ కళ్యాణ్‌కు సరైన రీతిలో గుణపాఠం చెప్పి శాశ్వతంగా రాజకీయాల నుండి తరిమేయడం జరుగుతుందని జోస్యం చెప్పారు. రాబోయే ఎన్నికలలో ఉదయగిరి అభ్యర్థిగా తనను గెలిపిస్తే గతానికి భిన్నంగా ఉదయగిరిని అన్ని విధాల అభివృద్ధి పరుస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి చింతం రెడ్డి పద్మావతి, జెడ్‌పిటిసి చెరుకుపల్లి రమణా రెడ్డి, సొసైటీ చైర్మన్ రామిశెట్టి తిరుపతయ్య, మండల వైసిపి కన్వీనర్ చింతంరెడ్డి సుబ్బారెడ్డి, వైస్ ఎంపిపి కృష్ణారెడ్డి, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు చప్పిడి తిరుపతిరెడ్డి, మండల జెసిఎస్ కన్వీనర్ మాబయ్య, సొసైటీ డైరెక్టర్లు తిరుపాలు, రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధి' బకాయిలు చెల్లించాలి

ప్రజాశక్తి-జలదంకి

ఉపాధి హామీ కూలీలకు తక్షణమే కూలీ చెల్లించాలని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తాళ్లూరు మాలాద్రి డిమాండ్ చేశారు. మంగళవారం జలదంకి తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తాళ్లూరు మాల్యాద్రి మాట్లాడుతూ వ్యవసాయ కార్మికులకు సరిగ్గా పనులు లేక ఇబ్బందులు పడుతున్నారని, ఉన్న ఉపాధి హామీ పనులు కూడా అనేక సమస్యలతో వెంటాడుతున్నాయన్నారు. అదేవిధంగా ఫీల్డ్ అసిస్టెంట్లకు కనీస వేతనాలు లేవన్నారు. 9, 10 వారాల నుండి ఉపాధి హామీ కూలీ డబ్బులు రాలేదని, తక్షణమే వారికి కూలీ చెల్లించాలన్నారు. ఒక కుటుంబానికి సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించాలన్నారు. ఉపాధి హామీ రోజువారి కూలీ రూ.600 ఇవ్వాలన్నారు. అదేవిధంగా మేట్ల సిస్టంను పునరుద్ధరించాల న్నారు. ప్లే స్లిప్పులు, పనిముట్లు, మెడికల్ కిట్లు, మజ్జిగ, తాగునీరు ఇవ్వాలన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లకు కనీస



మాట్లాడుతున్న తాళ్లూరి మాల్యాద్రి

వేతనాలు చెల్లించాలన్నారు. కేశవరం గ్రామంలో 3 సంవత్సరాల నుండి ఉపాధి హామీ పనులు లేక ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే వారికి పని కల్పించాలన్నారు. కార్యక్రమానికి 5 గ్రామాల నుంచి ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు. గట్టుపల్లి, రామవరప్పాడు, కేశ వరం, హనుమ కుంటపాలెం, చినక్రాక తదితర గ్రామాల నుంచి ఈ కార్యక్రమానికి వచ్చారు. ఈ మేరకు తహశీల్దార్ కార్యాలయంలో మెమోరాండం అందజేశారు. కార్యక్రమంలో వైశ్యుల వెంకటస్వామి, జానా చంద్రమౌళి, చెదెండ్ల మాల్యాద్రి, ప్రభుదాసు, తదితరులున్నారు.

నేడు టిడిపి నాయకులకు శిక్షణ

ప్రజాశక్తి-ఉదయగిరి : స్థానిక చెంచలబాబు యాదవ్ అతిథి గృహంలో బుధవారం మండల టిడిపి నాయకులకు భవిష్యత్ గ్యారెంటీ, ప్రజా వేదిక క్యాంపెనులపై ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం ఉంటుందని మండల కన్వీనర్ చింతనబోయిన బయన్న మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎంఎల్ఎ బొల్లినేని వెంకటరామారావు, మాజీ జెడ్‌పి చైర్మన్ టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి పి.చెంచలబాబు యాదవ్ లు హాజరవుతారన్నారు. కావున మండలంలోని టిడిపి నాయకులు ప్రజాప్రతినిధులు హాజరుకావాలని కోరారు.

రసాభాసగా సర్వసభ్య సమావేశం




ప్రజాశక్తి-కలిగిరి

మండల కేంద్రమైన కలిగిరిలోని మండల ప్రజా పరిషత్ కార్యక్రమంలో ఎంపిపి మెట్టుకూరి శిరీష, జెడ్‌పిటిసి పాలూరి మాల్యాద్రి రెడ్డి అధ్యక్షతన సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. మండల అభివృద్ధికి సంబంధించిన విషయాలు చర్చించారు. ఈ సమావేశంలో జెడ్‌పిటిసి, టిడిపి సర్పంచ్‌లు వెంగపనాయుడు, మాధవ మధ్య అభివృద్ధిపై వాదోపవాదాలు జరిగాయి. అధికార పార్టీ నాయకులు మాటలు విని అధికారులు టిడిపి సర్పంచ్‌ల హక్కులను కాలరాస్తున్నారని, కేంద్ర ప్రభుత్వం పంచాయతీలకు ఇచ్చిన నిధులను ఈ వైసిపి ప్రభుత్వం మోసం చేసిందని, పంచాయతీల్లో పారిశుధ్య కార్మికులకు, జీతాలు ఇవ్వడానికి కూడా డబ్బులు లేక, మురుగు కాలవులు క్లీన్ చేయడానికి, బ్లీచింగ్ చల్లడానికి నిధులు లేక ఇబ్బంది పడుతుంటే అభివృద్ధి చేశామని గొప్పలు చెప్పడం సరికాదున్నారు. గ్రామాలలో గత టిడిపి ప్రభుత్వంలో చేసిన అభివృద్ధే కానీ వైసిపి ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఎక్కడ.. గత ప్రభుత్వం చేసిన అభివృద్ధిపై ఈ ప్రభుత్వం చేసిన అభివృద్ధిపై చర్చకు సిద్ధమా అని టిడిపి సర్పంచ్‌లు సవాల్ విసిరారు. కార్యక్రమంలో ఎంపిడిఒ కళాధర్‌రావు, వివిధ శాఖల అధికారులు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, పాల్గున్నారు.

గ్రావెల్ తవ్వకాలపై ఆర్‌డిఒకు ఫిర్యాదు

ప్రజాశక్తి-కావలి

మండలంలోని రుద్రకోటలో భారీ ఎత్తున అక్రమంగా గ్రావెల్ తవ్వకాన్ని చేపడుతున్న విషయంపై మంగళవారం ఆర్‌డిఒ శీనా నాయక్‌కు పిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత పసుపులేటి సుధాకర్ ఫిర్యాదు చేశారు. మండల పరిధిలోని రుద్రకోటలో అనుమతులు లేకుండా ఇష్టప్రకారం వందల మీటర్లు తవ్వకాలు చేయడంపై చర్యలు చేపట్టాలని కోరారు. అయితే ఆర్‌డిఒ తమకు మైనింగ్‌కు ఎలాంటి సంబంధం లేదని, మైనింగ్ అధికారులకు ఈ విషయాన్ని తెలియపరుస్తానన్నారు. ఈ సందర్భంగా పసుపులేటి సుధాకర్ మాట్లాడుతూ డివిజనల్ మేజిస్ట్రేట్ తమకు మైనింగ్ శాఖకు సంబంధం లేదని చెప్పడం దారుణమన్నారు. ప్రజా సమస్యలపై అధికారుల



ఆర్‌డిఒకు వినతిపత్రం అందజేస్తున్న పసుపులేటి

దృష్టికి తీసుకెళ్లాలని వస్తే, ఆర్‌డిఒ కనీసం కూర్చోమని కూడా చెప్పలేదన్నారు. ఏ శాఖకు వెళ్లినా తమకి సంబంధం లేదని అనడం అన్యాయంగా ఉందన్నారు. గ్రావెల్ మాఫియాపై ఎంతదూరమైన పోరాడుతామని హెచ్చరించారు.



కాకర్ల సురేష్ ఆర్థికసాయం

ప్రజాశక్తి-ఉదయగిరి

మండల పరిధిలోని పలుచోట్ల కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ అధినేత కాకర్ల సురేష్ మంగళవారం పలువురికి ఆర్థికసాయం అందజేశారు. మండల పరిధిలోని వీరారెడ్డిపల్లి కాలనీలో ఉన్నేమొదల దావీదు రమణమ్మల కుమార్తె సంధ్యకు పెళ్లి కానుక పదివేల ఆర్థికసాయం చేశారు. అలాగే అంగవైకల్యంతో బాధపడుతున్న ఉన్నే మొదల బాలనాగమ్మను పరామర్శించి రూ.5వేలు తక్షణ ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న అన్ని వర్గాల ప్రజలను ఆదుకోవడమే తమ ట్రస్ట్ ముఖ్య ఉద్దేశమన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపేందుకు యువత మహిళలకు అభివృద్ధి కోసం డ్రైవింగ్ బ్యూటీషియన్ తదితర కోర్సులు అందిస్తున్నామన్నారు. ముఖ్యంగా నియోజకవర్గ ప్రజలు సంపూర్ణ ఆరోగ్యం అందించేందుకు ఎన్‌టిఆర్ సంజీవని ఆరోగ్య రథంతో ఉచిత వైద్యం మందులు పంపిణీ చేస్తున్నామన్నారు. బుధవారం 30న ఉదయం 10గంటలకు వింజమూరు మండల బుక్కాపురం రామాలయం వద్ద అందించే వైద్యసేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

అనధికారికంగా వందల మీటర్ల తవ్వకాలు



ప్రజాశక్తి-కావలి రూరల్

మండల పరిధిలోని రుద్రకోట జాతీయ రహదారికి ఆనుకోని ఉన్న ప్రధాన చెరువులో అక్రమంగా వందల మీటర్లు ఇష్టానుసారంగా గ్రావెల్ తవ్వేశారు. ఈ విషయాన్ని పల్లెపల్లెకు పసుపులేటి కార్యక్రమం ద్వారా రుద్రకోటకు వెళ్లిన సుధాకర్‌కు స్థానికులు వివరించారు. దాంతో ఆదివారం రాత్రి అక్కడికి చేరుకొని లోడింగ్‌కి సిద్ధంగా ఉన్న టిప్పర్‌ను పట్టుకుని పోలీస్ స్టేషన్లో అప్పగించారు. అనంతరం మంగళవారం గ్రావెల్ తవ్వకం చేపడుతున్న ప్రాంతానికి చేరుకొని స్థానికులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పసుపులేటి సుధాకర్ మాట్లాడుతూ మరో కేజీఎఫ్‌ను తలపించేలా ఈ ప్రాంతం ఉందని, రిషికొండ నుంచి రుద్రకోట వరకు కొండల్ని, నేలను ఇష్ట ప్రకారంగా తవ్వేసి కోట్లు దోచుకుంటున్నారని మండిపడ్డారు. కావలి ఎంఎల్ఎ గడపగడపకు తిరగడం కాదని, ఇక్కడికి వచ్చి స్థానికులకు సమాధానం చెప్పాలని ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డికి సవాల్ విసిరారు. భారీ ఎత్తున అక్రమంగా గ్రావెల్ తవ్వుతుంటే పోలీసు, రెవెన్యూ, మైనింగ్, ఇతర శాఖల అధికారులు ఏం చేస్తు న్నారని ప్రశ్నించారు. ఆయా శాఖల అధికారులు, ఎంఎల్ఎ కనుసనల్లో తవ్వకాలు జరుగుతుంటే ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గ్రామస్తులు నోరు తెరిచి ఇదేంటని ప్రశ్నిస్తే వారిపై అక్రమంగా కేసులు పెట్టి, నోరు తెరవ లేకుండా చేస్తున్నారని మండిపడ్డారు. ఇకపై నియోజకవర్గం మొత్తం తాను విస్తృతంగా పర్యటిస్తానని, ఎక్కడ గ్రావెల్ తవ్విన చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని, దీనిపై స్థానికులు, గ్రామస్తులతో కలిసి ఎంతటి పోరాడడానికి తన సిద్ధంగా ఉన్నట్టు తెలిపారు. కార్యక్రమంలో పసుపులేటి వెంకటేశ్వర్లు, గుంజి ప్రసన్న, అరుణ్, రుద్రకోట గ్రామస్తులున్నారు.

ఇసుక మాఫియాపై ఫిర్యాదు



ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్

తెలుగుదేశం పార్టీ జాతీయ నాయకులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఆత్మకూరు టిడిపి ఆధ్వర్యంలో రాష్ట్రంలో జరిగే ఇసుక అక్రమ మైనింగ్ మాఫియా పై మంగళవారం ఇసుక అక్రమ దోపిడీకి సంబంధించిన వివరాలను సాక్ష్యాధారాలతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ కొండయ్యకు, డిఎస్‌పి కార్యాలయంలో కోటారెడ్డికి వినతి పత్రం అందజేశారు. పోలీస్ స్టేషన్‌లో సబ్ ఇన్‌స్పెక్టర్‌కు ఈ ఇసుక దోపిడీ గురించి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పులిమి శైలజా రెడ్డి, పట్టణ అధ్యక్షులు తుమ్మల చంద్రారెడ్డి, మండల అధ్యక్ష కార్యదర్శులు సుంకర పెంచలయ్య చౌదరి, కేతా విజయభాస్కర్ రెడ్డి, పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

30 నుంచి సిపిఎం సమరభేరి



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-కావలి రూరల్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు 30వ తేదీ నుండి సెప్టెంబర్ 4వ తేదీ వరకు సిపిఎం ఆధ్వర్యంలో సమరభేరి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నాయకులు తెలియజేశారు. అందుకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను మంగళవారం సిపిఎం పార్టీ కార్యాలయంలో ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ బిజెపి కేంద్ర ప్రభుత్వం రెండవసారి అధికారంలోకి వచ్చిన తరువాత అనేకసార్లు పెట్రోల్, గ్యాస్, డీజల్, రైల్వే ఛార్జీలు నిత్యవసర వస్తువుల ధరలు పెంచిందని పెరిగిన ధరలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రజలెవరూ కొని తినే పరిస్థితిలో కూడా లేరని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ విధానాలను ముఖ్యమంత్రి తుస తప్పకుండా అమలు చేస్తున్నాడని, ప్రజా వ్యతిరేక పాలన కొనసాగిస్తున్న రాష్ట్రానికి ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయని బిజెపి ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి ప్రశ్నించకుండా, భారాలపై భారాలు మోపుతున్న నరేంద్రమోడీ ప్రభుత్వాన్ని బలపరుస్తుండడం రాష్ట్ర ప్రజలకు అన్యాయం చేయడమేనన్నారు. రాష్ట్రానికి ఇచ్చిన హామీలు ఏ ఒక్కటీ కూడా కేంద్ర ప్రభుత్వం అమలు చేయలేదని, అలాంటి ప్రభుత్వానికి ముఖ్యమంత్రి వంత పాడడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుందన్నారు. ముఖ్యమంత్రి అధికారంలోకి వచ్చిన తర్వాత బస్సు ఛార్జీలు, కరెంటు ఛార్జీలు, ఇంకా ఇతర ఛార్జీలు పెంచి ప్రజలపై బాదుడే బాదుడు చేపట్టాడని విమర్శించారు. దానివల్ల రాష్ట్ర ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి ఇద్దరూ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను తుంగలో తొక్కి ప్రజా, కార్మిక వ్యతిరేక పాలన కొనసాగిస్తున్నారని తెలిపారు. ఈ రెండు ప్రభుత్వాలు అవలంభిస్తున్న విధానాలను సిపిఎం తరఫున ప్రజల్లోకి తీసుకుపోయి ప్రజలను చైతన్య పరుస్తామన్నారు. ప్రజల ద్వారా పోరాటాలను కొనసాగించి ఇలాంటి ప్రభుత్వాలకు తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు వై.కృష్ణమోహన్, బి.కిష్టయ్య, వి బాబురావు, కె.రాకేష్, తదితరులు పాల్గొన్నారు.



పెళ్లికానుక అందజేత

ప్రజాశక్తి-జలదంకి

మండలంలోని కృష్ణాపాడు గ్రామానికి చెందిన పాడేటి వెంకటేశ్వర్లు, శీనమ్మ కుమార్తె వివాహం సందర్భంగా టిడిపి నాయకులు మంగళవారం కాకర్ల ట్రస్ట్ చైర్మన్ కాకర్ల సురేష్ పెళ్లి కానుక కింద రూ.10వేల నగదును అందజేశారు. వధూవరులైన హరీష్ - వర్షిత నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో వేలమూరి శ్రీనివాసులురెడ్డి, కొత్తపాలెం వెంకటరామిరెడ్డి, కొల్లూరు శ్రీనివాసులు, వెలసిరి పెంచలయ్య, జ్యోతి శ్రీనివాసులు, చాపలకొండ రాజయ్య, కుట్టు బోయిన దినేష్, శ్రీహరి, గ్రామస్తులు పాల్గొన్నారు.

అవార్డు ప్రదానం

ప్రజాశక్తి-కోవూరు

మండలంలోని పాటూరు జెడ్‌పిహెచ్ఎస్‌కి 2022-23 అకడమిక్ సంవత్సరానికి స్కూల్ ఆఫ్ స్పోర్ట్స్ ఎక్సలెన్సీ అవార్డు లభించింది. మంగళవారం జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో ఈ అవార్డును ప్రధానోపాధ్యాయులు గణపర్తి వెంకటేశ్వర్లునాయుడు, పీడీ భీమతాటి వెంకటరమణయ్యలకు ఇన్‌ఛార్జి డిఇఒ నారాయణరావు అందజేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం గణపర్తి వెంకటేశ్వర్లు నాయుడు మాట్లాడుతూ 2022-23 సంవత్సరంలో పాటూరు జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు ఎక్కువమంది రాష్ట్ర, జిల్లా, స్థాయిలో పాల్గొని పతకాలు సాధించినందుకు ఆంధ్రప్రదేశ్ స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు ఈ అవార్డు ప్రకటించడం గర్వకారణమన్నారు. క్రీడాంశాలలో తమ పాఠశాలలో పీడీ, విద్యార్థులకు ఎప్పుడూ కావల్సిన సౌకర్యాలు, తగిన స్వేచ్ఛ ఇవ్వడంతోనే మంచి ఫలితాలు వచ్చాయన్నారు. పీడీ భీమతాటి వెంకట రమణయ్య సామాన్య విద్యార్థుల్ని జాతీయస్థాయికి తీసుకెళ్లగలిగిన నేర్పరి అన్నారు. పాఠశాల విద్యార్థులు 200 పైగా పతకాలు సాధించారన్నారు. పాటూరు జడ్పీ ఉన్నత పాఠశాలకు తొలిసారి అవార్డు రావడంతో గ్రామస్తులు, విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

పలుచోట్ల తెలుగుభాష దినోత్సవ వేడుకలు



ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని నందవరం ఆదర్శపాఠశాలలో తెలుగు భాష వారోత్సవ వేడుకలను ప్రిన్సిపాల్ పేట శ్రీనివాసులురెడ్డి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మఒడిలో ఉండగానే నేర్చుకొనే మాతృభాష తెలుగు భాష అని, ఆ భాషతోపాటు ప్రపంచ భాషలను నేర్చుకొని తద్వారా సాంకేతిక నైపుణ్యతను పెంపొందించుకోని దేశాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. చంద్రయాన్-3లో పాల్గొన్న చాలామంది శాస్త్రవేత్తలు తమ మాతృభాషలో చదివారని ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆత్మకూరు ఆర్‌టిసి డిపో మేనేజర్ కరీమున్నీసా మాట్లాడుతూ ఎన్ని భాషలు నేర్చుకున్న మాతృభాషను మరువకూడదని తెలిపారు. ఆర్‌టిసి తరఫున పాఠశాల విద్యార్థులకు అవసరమైన అన్ని సహాయ సహకారాలను కొనసాగిస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా భారత్ స్కౌట్ అండ్ గైడ్ యూనిట్‌ను ఆర్‌టిసి డిపో మేనేజర్ ప్రారంభించారు. ఆర్‌టిసి డిపో అసిస్టెంట్ మేనేజర్ కల్పన విద్యార్థులకు యూనిఫారంను పంపిణీ చేశారు. జాతీయ క్రీడాదినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన వివిధ క్రీడలలో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ చైర్‌పర్సన్ చిట్టెం రాధ, తెలుగు ఉపాధ్యాయులు మంజుల, పార్వతి, జనార్ధన్, వ్యాయమ ఉపాధ్యాయుడు అఫ్రోజ్, ఇతర ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర బృందం, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి మర్రిపాడు : స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, ఎస్ఆర్ ఇంగ్లీష్ మీడియం ప్రయివేట్ స్కూల్, పలు జెడ్‌పి పాఠశాలల్లో తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా వాడుక భాష ఉద్యమాలకు ఆద్యులు బహుముఖ ప్రజ్ఞాశాలి గిడుగురామ్మూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అనంతసాగరం : మండల కేంద్రంలో గ్రంథ బాండాగారి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయుల వ్యవహారిక భాష పితామహుడు గిడుగు వెంకట రామమూర్తి, క్రీడా మాంత్రికుడు ధ్యాన్‌చంద్ జయంతి కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు ప్రసన్న రామ్మూర్తి పంతులు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతుల ప్రదానం చేశారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : తెలుగులో ఆంగ్ల పదాలు లేకుండా ఉపన్యాసం, పద్య పఠన పోటీలు, జానపద గేయాలను కళాశాల ప్రిన్సిపల్ ఎం.కిరణ్ నిర్వహించి బహుమతులను అందజేశారు. మంగళవారం స్థానిక ఆల్తూరి రామిరెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గిడుగు వెంకట రామమూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎం.సోమశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : శ్రీ చైతన్య డిగ్రీ కళాశాలలో మంగళవారం తెలుగు బాషా దినోత్సవాన్ని ఆర్ట్స్ విభాగంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కళాశాల డైరెక్టర్ పి.జానకి రామ్, తెలుగు భాషా దినోత్సవం ప్రాధాన్యతను, గ్రాంథిక భాషకు వ్యవహారిక భాష మధ్య గల వ్యక్తి తెలియజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పివి రావు, అర్థశాస్త్ర అధ్యాపకులు పి.కాంతారావు, బి.మాల్యాద్రి, రాజనీతి శాస్త్ర అధ్యాపకులు బి.మోహన్ రావు, బి.కొండల్ రావు, వాణిజశాస్త్ర అధ్యాపకులు ఎస్‌కె రఫీ, గణిత శాస్త్ర అధ్యాపకులు పి.వి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-విడవలూరు : మండల పరిధిలోని వావిళ్ల గ్రామం లోని. జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా విశ్రాంత అధ్యాపకుడు పి.శ్రీనివాసమూర్తి పాల్గొన్నారు ప్రధానోపద్యాయులు ఏటూరు చెంచురామయ్య, తెలుగు పండితులు శ్రీనివాసులు తెలుగు భాషా ప్రముఖ్యతను విశిష్టతను తెలిపారు. అలాగే హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవ వేడుక ఘనంగా నిర్వహించారు. వ్యాయామ ఉపాధ్యాయులు టి.సురేష్ బాబు మాట్లాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అర్.అరుంధతీరాయ్, ఎ.బలరామయ్య, సిబ్బంది పాల్గొన్నారు.



'ఓవెల్'లో తెలుగు భాష వారోత్సవాలు

ప్రజాశక్తి-నెల్లూరు : నెల్లూరు నగరంలోని 11వ డివిజన్ సరస్వతీ నగర్ ప్రాంతంలో ఉన్న ఓవెల్ మోడ్రన్ పాఠశాలలో 21వ తేదీ నుండి 26 తేదీ వరకు తరగతుల వారీగా ఏకపాత్రాభినయం, సామెతలు, పొడుపు, కథలు,వ్యాసాలు నీతి కథలు ఇలా వివిధ భాగాల నుండి పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఓవెల్ స్కూల్స్ చైర్మన్ ఆర్.వేణు పాల్గొని మంగళవారం గిడుగు వెంకట రామ్మూర్తి పంతులు జయంతి పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేశారు. ఆ స్కూలు ప్రిన్సిపాల్ యు.రమణనాయుడు విద్యార్థులతో మాట్లాడుతూ మాతృభాష గొప్పతనం గురించి తెలుగు వ్యవహారిక భాష పితామహుడు గిడుగు వెంకట రామ్మూర్తి పంతులు గ్రాంథికంలో ఉన్న మన తెలుగు భాష వాడుక భాషలో తీసుకోరాటానికి చేసిన గిడుగు ఉద్యమం గురించి వివరించారు. పోటీల్లో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందించారు. కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ ఇన్‌ఛార్జి రమాదేవి, హైస్కూలు ఇన్‌ఛార్జి ప్రసాద్ రెడ్డి, ఎ.జి.ఎమ్ సునీల్, పిఇటి.వెంకటేష్, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు
43వ వార్షికోత్సవ
ఆత్మకూరు నియోజకవర్గ
ప్రత్యేక అనుబంధం - 12 పేజీలు
బుధవారం 30 ఆగస్టు 2023
Advt Feature

ప్రజల గొంతుక ప్రజాశక్తి..

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి :పేద ప్రజల గుండె చప్పుడు ,దోపిడీ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి అక్షరం.. ప్రజల పక్షం అన్న నినాదంతో నడుస్తున్న ప్రజాశక్తి దినపత్రికలోని ప్రతి అక్షరం ప్రజల పక్షంగానే ఉంటుంది. ప్రస్తుతం మన చేతిలో ఉన్న ప్రజాశక్తి దినపత్రిక 42 ఏళ్ల క్రితం పురుడు పోసుకుంది. ప్రజాశక్తి పత్రిక జాతీయోధ్యమ కాలం నుంచే వెలువడుతుంది. 1942లో కమ్యూనిస్టు పార్టీ అధికార పత్రికగా మద్రాసులో తొలిసారి ఆవిర్భవించింది. 1945 నుంచి విజయవాడ కేంద్రంగా ప్రజాశక్తి మొదలైంది.జాతీయ ఉద్యమ నాయకులకు ప్రజాశక్తి పత్రిక కరదీపికగా మారడంతో బ్రిటీష్ హయాంలో నిషేధానికి గురైంది. ఈ పత్రిక స్వాతంత్ర్యం వచ్చాక 1948 లోను నిషేధానికి గురైంది. తెలంగాణ విముక్తి కోసం ప్రజాశక్తి నిర్వహించిన పాత్ర పై అప్పటి పాలకులు తట్టుకోలేక నిషేధానికి గురి చేశారు. 1969లో వారపత్రికగా తిరిగి ప్రజాశక్తి పునః ప్రారంభమైంది. ఆ తర్వాత 1981 ఆగస్టు ఒకటి నుంచి దినపత్రికగా రూపుదిద్దుకొని దాదాపు నాలుగు దశాబ్దాల పాటు శ్రామిక వర్గం, శ్రామిక వర్గానికి పీడిత, తాడితులకు ,అభివద్ధి కాముకులకు, అభ్యుదయ వాదులకు కరదీపికగా ప్రజాశక్తి కొనసాగుతుంది భూ పోరాటాలైన,వ్యవసాయ కార్మిక కూలీ పోరాటాలైన అన్నదాతల ఆకలి పోరాటాలకైనా ఉద్యోగ ఉపాధ్యాయ హక్కుల కోసం అయినా ప్రజాశక్తి నేనున్నానంటూ వారికి అండగా నిలుస్తుంది. ప్రపంచీకరణ నేపథ్యంలో ప్రజలు, కష్టజీవులు పడే ఇబ్బందులను ఇతర పత్రికలో పక్కదోవ పట్టించే ప్రయత్నం చేసిన వాస్తవాలను ప్రతిబింబించేలా ప్రజాశక్తి ముందు వరుసలో నిలుస్తుంది. ఆయా వర్గాల ప్రజల మన్ననలతో ప్రజాశక్తి దినపత్రిక దినదినాభివద్ధి చెందుతూ 1981లో మొదలైన ఈ పత్రిక రాష్ట్రవ్యాప్తంగా 8 ఎడిషన్ లతో మిగతా పత్రికలకు ధీటుగా పోటీలో నిలబడింది. కార్మికులు ,రైతులు, వ్యవసాయ కార్మికులు, వత్తిదారులు ,యువజనలు, మహిళలు ఇలా అన్ని వర్గాలకు ప్రత్యామ్నాయమీడియాగా ప్రజాశక్తి నిలుస్తుంది. గతంలో కేవలం పట్టణ ప్రాంతాలు జిల్లా ప్రాంతాలకే పరిమితమైన పత్రిక మారుమూల గ్రామాలకు కూడా వెళుతుంది. విభజన జిల్లాలోని 38 మండలాలకు ప్రజాశక్తి వెళ్తుంది వ్యాపార ధోరణికి భిన్నంగా ప్రజల్లో ప్రజాస్వామిక చైతన్యాన్ని రగిల్చే పాత్ర పోషిస్తుంది. వార్తలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో కూడా ప్రజాశక్తి ప్రత్యేక పాత్ర పోషిస్తుంది.









మట్టి విగ్రహాలను వాడండి.. పర్యావరణాన్ని కాపాడండి..!


వెంగారెడ్డిపాలెం వాసులు తయారు చేసిన మట్టి వినాయక ప్రతిమలు

మట్టి వినాయక ప్రతిమల తయారీలో వెంగారెడ్డిపాలెం వృత్తిదారుల చొరవ

ప్రజాశక్తి - సంగం

నాడు వినాయక చవితి పండుగ వచ్చిందంటే మట్టి వినాయక విగ్రహాలకు ఎంతో ప్రాధాన్యం ఉండేది. వాటికి ఎంతో గిరాకీ ఉండేది. నేడు ఆ స్థానాన్ని ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు ఆక్రమించాయి.ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో తయారుచేసిన విగ్రహాలతో పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని నిపుణులు హెచ్చరి స్తున్నారు. సమాజ శ్రేయస్సు కోరే స్వచ్ఛంద సంస్థలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో సంగం మండలంలోని వెంగారెడ్డి పాలెం గ్రామానికి చెందిన కుమ్మరులు జీవనోపాధి కోసమైనా, వారు చేసే వృత్తిలో సమాజ హితం కనిపిస్తోంది. వారిలో అక్షర జ్ఞానం లేకపోయ ఎనా సమాజహితం కోరి గిట్టుబాటు కాకపోయినా, కష్టనష్టాలకోర్చి మట్టి వినాయక ప్రతిమల తయారీలో ముందడుగు వేస్తున్నారు. అరకొర ఆదాయానికే మన జిల్లాతో పాటు పక్క జిల్లాలకు సైతం వివిధ ప్రాంతాలకు వినాయక ప్రతిమలను పండుగకు ముందే తరలిస్తున్నారు. మట్టి వినాయక విగ్రహాలనే వాడండి.. పర్యా వరణాన్ని కాపాడండి అంటూ ప్రజల్లో చైతన్యం తెస్తున్నారు.


మట్టి వినాయక ప్రతిమల తయారీలో నిమగ్నమైన మహిళ

వెంగారెడ్డిపాలెంలో సుమారు 30 కుటుంబాలకు పైగా కుమ్మరులు తమ వృత్తిని నమ్ముకుని జీవిస్తున్నారు. కుండలతో పాటు వినాయక చవితి వస్తుందంటే వినాయక విగ్రహాలు తయారు చేస్తారు.రైతులు తొలి ఏకాశి నాడు ఎలా ఏరువాక సాగిస్తారో వారు ఏకాశి నుంచి మట్టి వినాయక విగ్రహాల తయారీకి శ్రీకారం చుడతారు. మట్టి లభ్యం కాకపోయినా దూర ప్రాంతాల నుంచి మట్టిని కొనుగోలు చేసి మట్టి వినాయక విగ్రహాల తయారీలో నిమగ్నమవుతారు. అర అడుగు నుంచి సుమారు ఒకటిన్నర అడుగు ఎత్తు ఉండే మట్టి విగ్రహాలను తయారు చేస్తారు. వీరి వద్దనున్న అచ్చుల ఆధారంగా మట్టి గణపతుల ప్రతిమలను తయారు చేస్తారు. సహజమైన రంగులతో సుందరంగా రంగులు వేసి అద్భుతంగా తీర్చి దిద్దుతారు. అనంతరం వినాయక చవితి పండుగకు ముందు రోజు మన జిల్లాతో పొరుగు జిల్లాలకు తరలించి విక్రయిస్తారు. ఖర్చులు పెరుగుతుండటంతో వీరికి గిట్టుబాటు కావడం లేదు. అయినా వచ్చినా ఆదాయంతోనే సంతప్తి పొందుతూ కొన్ని ఏళ్ల నుంచి తమ సాంప్రదాయ వృత్తిని వదల కుండా



కొనసాగిస్తున్నారు. సుమారు 25 వేలకు పైగా మట్టి వినాయక విగ్రహాలు జిల్లా నలుమూలలకు తరలిస్తామని చెబుతున్నారు. గత రెండేళ్లలో కరోనాతో తీవ్ర ఇబ్బందులకు గురయ్యామని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో తమను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.

సంగం బ్యారేజీకి పర్యాటక శోభ వచ్చేనా..!

నెల్లూరు జిల్లాకే తల మాణికం సంగం బ్యారేజి.సంఘం బ్యారేజి నుంచి జిల్లాలో సుమారు ఐదు లక్షల ఎకరాలకు పైగా సాగు నీరందిస్తారు. ప్రకతి సౌందర్యంగా ఉండే సంగం బ్యారేజీ వైపు ప్రభుత్వం దష్టి సారిస్తే పర్యాటకంగా అభివద్ధి చెందుతుంది. గతేడాది ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంగం బ్యారేజీని లాంఛనంగా ప్రారంభిం చారు. బ్యారేజీ ప్రారంభ సమయంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బ్యారేజీను పర్యాటకంగా అభివద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.



ప్రజాశక్తి - సంగం

దక్షిణాసియా ఖండంలోనే ఇప్పటికీ ప్రసిద్ధి గాంచిన ఆనకట్ట సంగం ఆనకట్టగా జలవనరుల శాఖ అధికారులు చెబుతుంటారు. పెన్నా నది జలాలను సముద్రంలో కలపకుండా సద్వినియోగం చేసుకునేందుకు 1882-85 మధ్య కాలంలో సంగం వద్ద పెన్నా నదికి అడ్డుగా 1242 మీటర్ల పొడవైన ఆనకట్టను ఆంగ్లేయులు నిర్మించారు. ఆనకట్ట నిర్మించి138 ఏళ్లు కావడంతో శిధిలావస్థకు చేరిన నేపథ్యంలో సంగం పెన్నానది పై 1200 మీటర్ల పొడవైన బ్యారేజిను నిర్మించారు. ఆనకట్ట కు బ్యారేజి లకు మధ్య సుమారు 250 ఎకరాల విస్తీర్ణంలో నీరు నిల్వ ఉంటుంది. దీంతో ఎటు చూసినా జల సౌందర్యం అలరారుతూ ఉంటుంది. ఈ అందాన్ని సమీపంగా తిల కించెందుకు వీలవుతుంది. సంఘం ఆనకట్ట ప్రారంభ స్థానం నుంచి బ్యారేజీ వరకు రహదారులు గొర్లు కట్ట అందుబాటులో ఉండడంతో సందర్శకులు విరివిగా వస్తుంటారు. బ్యారేజీ ప్రారంభ స్థానంలో పచ్చదనంతో శోభాయ మానంగా ఉంది. ఈ ప్రాంతంలో కాసేపు సేదదీరితే ఉల్లాసభరితంగా ఉంటుంది. బ్యారేజీ నుంచి కావలి కాలువ, కనిగిరి రిజర్వాయర్ ప్రధాన కాలువలకు సాగునీటి సరఫరా చేసే సంయుక్త కాలువ గట్టున ఏర్పాటుచేసిన మినీ పార్కు సుందరంగా అందరిని ఆకట్టుకుంటుంది. జిల్లా కేంద్రానికి 32 కిలోమీటర్ల దూరంలోనే సంఘం బ్యారేజీ ఉంది. నెల్లూరు - ముంబై జాతీయ రహదారికి అనుసంధానంగా ఉంది. తిరుమల తిరుపతికి వెళ్లేందుకు సమీప దారి. జాతీయ రహదారికి ప్రత్యామ్నాయ మార్గం. పర్యాటక రంగం పరుగులు తీయాలంటే బ్యారేజీ ఆనకట్ట మధ్య ఘాట్లు నిర్మించాలి. అతిథి గహం నిర్మిస్తే వసతి ఉంటుంది. బోటు షికారు ఏర్పాటు చేస్తే ఆనందాన్నిస్తుంది. పొర్లు కట్టపై రక్షణ కల్పించాలి. పచ్చదనం పెంచేందుకు చర్యలు చేపట్టాలి. మోడల్ హౌస్ నిర్మిస్తే ఆనకట్ట వివరాలు సులభంగా తెలుస్తాయి. బాలల కోసం ప్రత్యేకంగా పార్కు ఏర్పాటు చేస్తే వినోదమే వినోదం. సంగమేశ్వరా లయాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా అభివద్ధి చేస్తే భక్తుల రాక పెరుగుతుంది. సంగం బ్యారేజీని జాతీయ రహదారికి అనుసంధానం చేయాలి. సంఘం బ్యారేజ్ వద్ద పెన్నానది అందాలను తిలకించి పులకించే పర్యాటకులకు సదుపాయాలు నామమాత్రంగా కూడా లేనందున తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మండే ఎండల నుంచి కాపాడు కునేందుకు కనీసం నీడలేదు తాగేందుకు నీటి వసతి లేదు. ఎంతో ప్రసిద్ధిగాంచిన సంఘం బ్యారేజీని పర్యాటకంగా అభివద్ధి చేస్తే సంఘం మండలం తో పాటు పరిసర మండలాలు కూడా ఎంతో అభివద్ధి చెందుతాయని ప్రజలు భావిస్తున్నారు.



కాగితంపై కళాకృతులు..!

సంగం జెడ్పి హైస్కూల్ విద్యార్థుల సృజనాత్మకత

ప్రజాశక్తి -సంగం

జాతిపిత మహాత్మా గాంధీ బోధనలను అనుసరిస్తూ తన సజ నాత్మకతతో కాగితంపై కళాకతులు ఆకట్టుకునేలా రూపొం దిస్తున్నారు. వథా కాగితం, అట్టముక్కలు, నూలు దారం పత్తితోపాటు వివిధ రకాల వ్యర్థ పదార్థాలను సేకరించి వాటితో అందమైన బొమ్మలను తయారు చేస్తున్న సంగం గ్రామానికి చెందిన జడ్పీ హైస్కూల్ విద్యార్థులపై నేపుణ్యం స్ఫూర్తిదాయకంగా ఉంది.



వివిధ గ్రామాల్లోని నిరుపేద కుటుంబాలకు చెందిన బాలలు సంగం జెడ్పి హైస్కూల్లో విద్యాభ్యాసం చేస్తున్నారు. ఆరో తరగతిలో చేరిన తర్వాత విద్యాభ్యాసనికే పరిమితం చేయకుండా వివిధ అంశాల్లో ప్రోత్సహిస్తున్నారు. ప్రధానోపాధ్యాయులు మాల్యాద్రి పర్యవేక్షణలో 6 నుంచి 8వ తరగతి కి చెందిన సుమారు 300 మంది విద్యార్థులకు క్రాఫ్ట్ విభాగంలో ప్రత్యేకంగా శిక్షణ ఇస్తున్నారు. పాఠశాలలో మహమ్మద్ ఇమ్రోజ్ క్రాఫ్ట్ ఉపాధ్యాయులుగా వ్యవహరిస్తున్నారు. మహాత్మా గాంధీ చెప్పిన విధంగా వత్తి విద్యా బోధన ఇందులో ముఖ్యాంశంగా ఉంది. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మాత్రమే పిచ్చుకలు, వివిధ పక్షులు వాటి గూళ్లు గురించి అవగాహన ఉంటుంది. బాల్యం నుంచి వాటిని గమనిస్తూ ఉంటారు. తమ మనోఫలకం మీద ముద్రిం చుకున్న ఆకారాలను వారు ప్రతిభతో యథాతథంగా తయారు చేస్తుండటం విశేషం. కుట్టు మిషన్ల వద్ద వినియోగించే దారాన్ని గట్టి అట్టకు చుట్టి ఉంటారు. అవి చిన్న చిన్న గొట్టాలుగా ఉంటాయి. వాటి సాయంతో పిచ్చుక గూడుని సష్టించిన విద్యార్థులు వాటిలో దారం దూది ఉపయోగించి పిచ్చుకల ప్రతిమలను ఏర్పాటు చేశారు. పుష్పగుచ్చాలు ఫోటో ఫ్రేమ్‌లు, గహాలంకరణకు వినియోగించే సామగ్రిని తయారు చేస్తున్నారు. వాటితో తమ తరగతి గదుల్లో, గ్రంథాలయం లో అలం కరిస్తున్నారు. ప్రతిరోజు ఒక పీరియడ్ వంతున ప్రత్యేకంగా సమయం కేటాయిస్తున్నారు. విద్యార్థులు తొలుత వివిధ రకాల రంగుల కాగితాలు, అందుబాటులోని వ్యర్థాలను ఖర్చు లేకుండా సేకరిస్తున్నారు. వాటితో వివిధ కళాకతులను రూపొందించేందుకు శిక్షణ పొందుతున్నారు. తొలుత కాగితాలు వ్యర్థ పదార్థాలను విద్యార్థులు వారి ఇష్టానుసారం కత్తిరిస్తారు. ఆ తర్వాత వాటిని క్రమబద్ధం ఆకతుల రూపురేఖలు వచ్చేలా మెలకువలు నేర్చు కుంటున్నారు. ఈ ప్రక్రియ ద్వారా బాలల మానసిక ఒత్తిడికి దూరమవుతున్నారు. బొమ్మల తయారీలో ఉల్లాసంగా గడు పుతున్నారు. ఫలితంగా మిగిలిన సమయంలో పాఠ్యాంశాలు నేర్చుకునేందుకు ఆసక్తి చూపుతున్నారు. ప్రతి సంవత్సరం ఒకరోజు వారు రూపొందించిన బొమ్మలతో కొలువును నిర్వహిస్తూ ప్రతి భావంతులకు బహుమతులు అందిస్తున్నారు.


కళాకృతులను ప్రదర్శిస్తున్న చిన్నారులు

అభివృద్ధి పథంలో 'చినమాచనూరు'

సర్పంచ్ కటకం నరసింహారావు

ప్రజాశక్తి-మర్రిపాడు

గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందితే రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతుందని, చిన్నమాచనూరు గ్రామపంచాయతీ సర్పంచ్ కటకం నరసింహారావు పేర్కొన్నారు. మండలంలో మేజర్ పంచాయతీ అయిన చినమాచనూరు అభివృద్ధి పథంలో దూసుకెళ్తూ ఆదర్శ గ్రామ పంచాయతీ దిశగా అడుగులు వేస్తుందని ఆయన పేర్కొన్నారు. సర్పంచ్‌గా తొలి ఏడాదిలోనే ప్రభుత్వ నిధులతో పాటు సొంత నిధులనూ వెచ్చించి పంచాయతీని అగ్రగామిగా నిలబెట్టానన్నారు. రాజకీయాల కతీతంగా పంచాయతీ అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. గ్రామాల అభివృద్ధితోనే గ్రామ స్వరాజ్యం సాధ్యమవుతుందని జాతిపిత గాంధీజీ కన్న కలలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సహకారం చేస్తున్నారన్నారు. దోమల నివారణకు మందులు పిచికారీ చేస్తూ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇప్పటికే గ్రామంలో పలు అభివృద్ధి పనులు పూర్తయ్యాయన్నారు. పంచాయతీలో నెలకొన్న మంచినీటి సమస్యను పరిష్కరించినట్లు తెలిపారు. రైతులు పొలాల్లోకి వెళ్లేందుకు ఇబ్బందులు పడుతుండగా రూ.5 లక్షలతో గ్రావెల్ రోడ్డు వేసినట్లు తెలిపారు. పంచాయతీలో రూ.55 లక్షలతో ప్రజలు కోరిన చోట సిసి రోడ్లను వేశారు. రూ.3.40లక్షల నిధులు వెచ్చించి, డ్రెయినేజీలు ఏర్పాటు చేసి మురుగునీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ప్రభుత్వం మంజూరు చేసిన పాల కేంద్రం నిర్మాణ దశలో ఉండగా త్వరలో పూర్తి చేస్తామన్నారు. మంచి నీటి సమస్య లెత్తకుండా జల్‌జీవన్ మిషన్‌లో భాగంగా బొగ్గేరు నుంచి రూ.50లక్షలతో పైప్‌లైన్, రూ.6 లక్షలతో వాటర్ పంపు, రూ.3లక్షలతో కొత్త మోటర్‌ను ఏర్పాటు చేసి నీటిని సరఫరాను పునరుద్ధరించామన్నారు. ఎస్‌సి కాలనీ చుట్టూ అడవిని తలపించేలా ఉన్న కంప చెట్లను తొలగించినట్లుత ఎలిపారు. పంచాయతీలో అన్ని శాఖల సమన్వయంతో పని చేస్తే ప్రతి గ్రామం అభివృద్ధి పథంలో పయనిస్తుందన్నారు. గ్రామ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సమస్యలను తెలుసుకొని పరిష్కరిస్తున్నారని, ఏళ్ల తరబడి అపరిష్కృతంగా ఉన్న పనులను పరిష్కరిస్తున్నట్లు గ్రామ ప్రజలు తెలిపారు.




కటకం నరసింహారావు
సర్పంచ్, చినమాచనూరు

కార్పొరేట్ల గుప్పిట్లో మీడియా

'మీడియా సంస్థలు నిష్పక్షపాతంగా ఉండాలి. వాస్తవాలను ఉన్నది ఉన్నట్టుగా చెప్పాలి. ఎటువైపు మొగ్గు చూపకూడదు..' ఇది సాధారణంగా ప్రజల్లో ఉండే అభిప్రాయం! దీనికి తగ్గట్టుగానే వివిధ మీడియా సంస్థల ప్రచారం కూడా ఉంటుంది. తాము మాత్రమే నిఖార్సైన నిజాలు చెబుతామని, జర్నలిజానికి ప్రాణ ప్రతిష్ట చేస్తామని, ప్రజల కళ్లు, చెవులు అన్నీ తామే అవుతామని గొంతు చించుకుం టాయి! అదే వాస్తవమైతే ఇన్ని మీడియా సంస్థలు ఎందుకు? ఒక్కటే సరిపోతుంది కదా! ఈ మీడియా సంస్థలన్నీ ఏం చేస్తున్నాయి? ఉమ్మడి అజెండా ఏమైనా ఉందా? వీటిని నడిపిస్తున్న శక్తి ఏమిటి? తమను తాము ప్రధాన స్రవంతిగా చెప్పుకునే ఈ సంస్థలు ఎవరి కోసం పనిచేస్తున్నాయి?

పాత్రికేయరంగ నిష్పక్షపాతంపై చర్చ ఈ నాటిది కాదు. పత్రికలు పుట్టినప్పటినుండి ఈ అంశంపై వాదోపవాదనలు సాగుతూనే ఉన్నాయి. పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన దేశాల్లో 18వ శతాబ్దంలోనే ఈ చర్చ ప్రారంభ మైంది. పత్రికలు పక్షపాత ధోరణితో వ్యవహరి స్తున్నాయని, కార్మికులు, పేదలకు సంబంధిం చిన అంశాలను పట్టించుకోవడం లేదనే అభిప్రాయాలు అప్పుడే వ్యక్తమ య్యాయి. చరిత్ర ప్రసిద్ధి గాంచిన రష్యా విప్లవానికి ముందు లెనిన్ రాసిన 'ఏం చేయాలి?' లో కార్మికవర్గానికి, దానికి నాయకత్వం వహించే పార్టీకి ప్రత్యేకంగా ఒక పత్రిక ఉండాలని, దానిని జనబాహుళ్యంలోకి విస్తారంగా తీసుకు పోవాలని సూచించిన విషయం తెలిసిందే. బ్రిటీష్ పాలనలో ఉన్న మన దేశంలో స్వాతంత్ర సాధనే లక్ష్యంగా వివిధ భాషల్లో అనేక పత్రికలు ఆవిర్భంచాయి. మన రాష్ట్రానికి వస్తే 'పెట్టుబడికి..కట్టుకథకు పుట్టిన విషపుత్రిక' అని మహాకవి శ్రీశ్రీ అభివర్ణించారు. ఈ ఉదాహరణలన్ని ఆవిర్భావం నుండి మీడియా సంస్థల ప్రస్థానం సాగుతున్న తీరును గుర్తు చేయడానికే! ఒకప్పుడు వ్యక్తులకు, సంస్థలకు పరిమితమైన మీడియా సంస్థల్లోకి కార్పొరేట్ యాజమాన్యాలు అడుగిడాయి. వీటితో పాటే, అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి ప్రవహిస్తోంది. ఈ నిధుల ప్రవాహానికి అనుగుణంగా వాటి ఉద్దేశాలు, లక్ష్యాలు మారిపోతున్నాయి.

పెట్టుబడిదారీ వ్యవస్థకు కేంద్రస్థానంగా ఉన్న అమెరికాలో చోటుచేసుకున్న మార్పులను పరిశీలిస్తే మీడియా ప్రస్థానం ఎలా సాగుతోందో అర్థం చేసుకోవచ్చు. 1730వ దశకంలో చాలా తక్కువ సంఖ్యలోనే దిన పత్రికలు అక్కడ ప్రచురితమయ్యేవి. దాదాపుగా అన్ని వ్యక్తుల ఆధీనంలో నడిచేవే! స్థానిక ప్రభుత్వాల మీద విమర్శలు, ప్రజా సమస్యకు పెద్దపీటవేసేవి. ఈ రాతలను సహించలేక 1734లో న్యూయార్క్ గవర్నర్ జాన్‌పీటర్ జెంజర్ అనే సంపాదకుడిపై క్రిమినల్ కేసులు పెట్టారు. ఈ కేసులకు వ్యతిరేకంగా చేసిన జాన్‌పీటర్ చేసిన పోరాటం పత్రికా స్వేచ్ఛ అంశాన్ని మొట్టమొదటిసారిగా అమెరికాలో తెరపైకి తెచ్చింది. 1760 -70 సంవత్సరాల నాటికి వివిధ రాష్ట్రాల్లో 24 వారపత్రికల ప్రచురణ ప్రారంభమైంది. ఈ పత్రికలన్నీ కలిసి నెట్‌వర్క్‌గా ఏర్పడి వార్తలను పంపిణీ చేసుకునేవి. 1790లో రెండు పార్టీల వ్యవస్థ ఏర్పాటైన తరువాత సిద్ధాంత ప్రచారం కోసం రెండు పార్టీలు విడివిడిగా పత్రికల ముద్రణ చేపట్టాయి. జాతీయస్థాయి నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేశాయి. తమ పార్టీ భావజాలాన్ని ప్రచారం చేయడం, ప్రత్యర్థి పార్టీ మీద దాడి చేయడం వీటి ప్రధాన కర్తవ్యం.కరపత్రాలను కూడా అవి ముద్రించేవి. ఈ మీడియావార్‌లో భాగంగానే నియంత్రణకోసం అధికారంలో ఉన్న పార్టీలు చట్టాలు కూడా చేసేవి. 1798లో అధికారంలో ఉన్న ఫెడరలిస్టులు చేసిన ఒక చట్టం కారణంగా రిపబ్లిక్ పార్టీకిచెందిన దాదాపు 24 మంది పత్రికల సంపాదకులు, సిబ్బందిపై కేసులు పెట్టి జైళ్లపాలుచేశారు. 1850వ సంవత్సరపు అధికారిక లెక్కల ప్రకారం ఈ రెండు పార్టీలు దేశవ్యాపితంగా 1,630 పత్రికలను వెలువరించేవి. రెండు పార్టీలకు సంబంధం లేకండా 83 పత్రికలు ఉన్నప్పటికీ వీటి స్వతంత్రత ప్రశ్నార్థకమే! ఎప్పటికప్పుడు అందే ప్రయోజనాల ఆధారంగా వీటి మొగ్గు మారేవన్న విశ్లేషణలు ఉండేవి. 20వ శతాబ్దపు ప్రారంభానికే అమెరికా పత్రికారంగంపై వాణిజ్యప్రకటనల ప్రభావం కనిపించింది. పత్రికల్లో రాజకీయ వార్తల నిడివి తగ్గి వాణిజ్య అంశాలకు ప్రాధాన్యత పెరిగింది. పత్రికలు ఆదాయ వనరుల కోసం వాణిజ్యసంస్థలపై ఆధారపడటంతో రాజకీయ నేతల అవినీతిపై కథనాలు పెరిగాయి. కొంతమేరకు ప్రజా సమ స్యలు చర్చకు వచ్చాయి. అదే సమ యంలో వాణిజ్య ప్రకటనలు ఇస్తున్న సంస్థల ప్రయోజనాలకు పెద్దపీట వేయడం, అవి చేసే నేరాలను చూసీ చూడనట్టు వదిలివేయడం ప్రారంభమైంది. రేడియో, టెలివిజన్ల రంగ ప్రవేశం, ప్రచురణ రంగంలో వచ్చిన మార్పు లతో పత్రికల యాజమాన్యాలకు అవసరమైన నిధుల సమకూర్చుకోవడమే అత్యంత ప్రాధా న్యంగా మారింది. దీనికను గుణంగా ప్రచు రించే అంశాల్లో మార్పులు చోటుచేసుకునేవి. ఇంటర్‌నెట్ రాకతో పోటీ మరింత పెరిగింది. అనేక పత్రికలు మూత పడ్డాయి. అప్పటివరకు ప్రకటనల ద్వారా పత్రికా రంగాన్ని పరోక్షంగా నడిపించిన కార్పొరేట్ సంస్థలు నేరుగా మీడియా రంగంలోకి అడుగుపెట్టాయి. భారీ పెట్టుబడులతో వార్తా, వినోద ఛానళ్లు, వెబ్‌సైట్లు, రేడియో స్టేషన్లతో తో పాటు దిన, వార పత్రికలను ప్రచురించే కార్పొరేట్ మీడియా గ్రూపులు ఆవిర్భవించాయి. 1993లో 90శాతం మీడియా 50 కంపెనీల చేతుల్లో ఉండేవి. ఇప్పుడు 4 కంపెనీలు 90శాతం అమెరికా మీడియాను స్వాధీనం చేసుకున్నాయి. సంఖ్యాపరంగా ఎన్నో పత్రికలు, ఛానళ్లు, రేడియో, స్టేషన్లు ఉన్నట్టు కనిపించినప్పటికీ వీటిని నడిపించే అదృశ్య హస్తం మాత్రం ఆ నాలుగు కంపెనీ లదే! బ్రిటన్‌లో 1986 వరకు 9 బహుళజాతి సంస్థలు 200 రకాల వార్తా పత్రికలు, మ్యాగజైన్లను ప్రచురించేవి. ప్రస్తుతం మూడు కంపెనీల చేతుల్లో 80 శాతం పైగా మీడియా రంగం కేంద్రీకృత మైంది. ఇప్పుడు న్యూస్ రూమ్‌లలో వార్తలు, విశ్లేషణలపై చర్చ జరగదు. తమ భావజా లానికి అనుగుణంగా పాఠకులను ప్రభావితం చేసేలా సమాచారాన్ని ఎలా వండివార్చాలన్నదే కీలకం! దీని వెనుక ఎవరి ప్రయోజనాలు దాగున్నాయో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు!



భారత్‌లో ఇలా ...

వలసపాలనకు వ్యతిరేకంగా స్వాత ంత్ర సాధనే లక్ష్యంగా భారతదేశం లోని వివిధ ప్రాంతాల్లో ప్రారంభమైన అనేక పత్రికలు ప్రారంభం నుండే కాంగ్రెస్‌కు అనుకూల వైఖరిని తీసుకున్నాయి. స్వాతంత్ర పోరాటం లోని భిన్నస్వరాలను వినిపించకుండా చేసే ప్రయత్నం చేశాయి. విప్లవకారుల పాత్రను, వారి కార్యక్రమాలను సాధ్యమైనంత తక్కువ చేసి చూపాయి. స్వాతంత్రానంతరం వాటి వర్గ స్వభావాన్ని బహిరంగంగా ప్రదర్శించడానికి ఏ మాత్రం వెనుకంజవేయలేదు. మన రాష్ట్రానికే వస్తే ఆ పోరాటంలోనే పురుడుపోసుకున్న ఒక పత్రిక అమృతాంజన్ విక్రయాలకు, కమ్యూనిస్టులపై విష ప్రచారానికే పెద్దపీట వేసింది. దేశ వ్యాప్తంగా కూడా ఇదే పరిస్థితి నెలకొనడం యాధృశ్చికం కాదు. పత్రికా యాజమాన్యాల వర్గదృష్టే దీనికి కారణం. దీనర్థం ప్రజల సమస్యలు అసలు ప్రస్తావ–నకు రావని కాదు. వాటికి చాలా సందర్భాల్లో పెద్దపీట కూడా లభిస్తుంది. అయితే, సమస్య వెనుక ఉన్న అసలు కారణాన్ని మాత్రం విశ్లేషించకుండా పదాడంబరాలతో కప్పివేయడమే కనిపిస్తుంది. లేనిపక్షంలో అస్థిత్వ వాదాలకు దారితీసేలా కథనాలు ప్రచురణ జరుగుతుంది. ఆర్థిక సంస్కరణల ముందు వరకు పత్రికలకు ప్రధాన ఆదాయ వనరులు వివిధ వాణిజ్యసంస్థలు ఇచ్చే ప్రకటనలే! ప్రకటనల ద్వారా వచ్చే ఆదాయం కోసం కొన్ని వార్తలను తొక్కిపెట్టడం వంటి సంఘటనలు అప్పుడప్పుడు చోటుచేసుకునేవి. ఆర్థిక సంస్కరణల తరువాత ఈ పరిస్థితిలో గణనీయమైన మార్పు వచ్చింది. సంస్కరణల ఫలితంగా పెద్దఎత్తున డబ్బుపోగేసుకున్న రాజకీయ నేతలు, కార్పొరేట్ సంస్థల యజమానులు మీడియాపై కన్నేశారు. ఫలితంగా దేశవ్యాప్తంగా మీడియా సంస్థల అంతర్గత పొందికలో భారీ మార్పు చోటుచేసుకుంది. అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి ప్రవాహం మొదలైన తరువాత ఈ పరిస్థితి మరింత స్పష్టంగా కనపడుతోంది. అనేక మీడియా సంస్థలు ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ కార్పొరేట్ల గుప్పెట్లోకి వెళ్లిపోయాయి. రిలయన్స్ ప్రస్థానం సాగిన తీరే దీనికి నిదర్శనం. 1993లో నెట్‌వర్క్ 18 పేరుతో మీడియా రంగంలోకి ప్రవేశించిన రిలయన్స్ ఇప్పుడు భారతీయ మీడియా రంగాన్ని ప్రత్యక్షంగానూ. పరోక్షం గానూ శాసిస్తోంది. విక్రయాలు, విలీనాలతో అన్ని ప్రాంతీయభాషల్లోకి ప్రవేశించింది. ఈ గ్రూపు ఆధీనంలో దేశవ్యాప్తంగా వివిధ రకాల ఛానళ్లు దాదాపు 70 నడుస్తున్నట్లు అంచనా. మరో ఆరేడు ఛానళ్లను తేవడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. మిగిలిన మీడియా సంస్థల్లోనూ ఇదే విధంగా కార్పొరేట్ శక్తులు, పెట్టుబడ దారులుగా మారిన రాజకీయ నేతలు ప్రవేశించారు. దాదాపు 80శాతం భారతీయ మీడియా కార్పొరేట్ సంస్థల కనుసన్నల్లో నడుస్తున్నట్లు అంచనా.

ఫలితం ఏమిటి?

కార్పొరేట్ల ప్రభావం పెరగడంతో వాటి ప్రయోజనాల పరిరక్షణే మీడియా సంస్థలకు కీలకంగా మారింది. మరోవైపు ఆదాయం కోసం ఎంతకైనా దిగజారే ధోరణి పెరిగింది. రిలయన్స్‌కు వ్యతిరేక కథనాలు మెజార్టీ పత్రికల్లోనూ, ఛానళ్లలోనూ కనపడకపోవడం ఒక ఉదాహరణకాగా, కోబ్రాపోస్ట్ ఇటీవల నిర్వహించిన స్టింగ్ ఆపరేషన్‌లో ఒక రాజకీయ పార్టీకి అనుకూలంగా మతోన్మాదాన్ని పెంచే కథనాలను ఇవ్వడానికి అనేక మీడియా సంస్థలు అంగీకరించడం మరో ఉదాహరణ. ఇలా అంగీకరించిన వాటిలో దేశ ప్రజలు ప్రతిష్ఠాత్మకంగా భావించే సంస్థలు కూడా ఉండటం గమనార్హం. ప్రతికూల పరిస్థితులు ఉన్నప్పుడు అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి ఫాసిస్టు ధోరణులను పెంచడానికి కూడా వెనుకాడదని ఆర్థికవేత్తలు చెబుతారు. 2014 ఎన్నికల సందర్భంగా భారత్‌లోని కార్పొరేట్లు బిజెపికి అనుకూల వైఖరి తీసుకున్న సంగతి తెలిసింది. అధికశాతం మీడియా సంస్థలు కూడా ఇదే వైఖరిని తీసుకోవడం యాధృశ్చికమేమి కాదు. నరేంద్రమోడీ నేతృత్వంలో గుజరాత్‌లో అద్భుతాలు జరిగిపోయాయన్న భ్రమలను ఒక వ్యూహం ప్రకారం అనేక మీడియా సంస్థలు అప్పట్లో ప్రచారంలోకి తెచ్చాయి. ఆ తరువాత వాస్తవాలు వెలుగులోకి వచ్చినా వాటిని పట్టించుకోలేదు. నోట్లరద్దు, జిఎస్‌టిలతో బ్రహ్మాండం బద్దలవుతుం దన్నట్లుగా బిజెపి చేసిన ప్రచారానికి బాకా ఊదింది కూడా ఈ సంస్థలే! ఇప్పుడు వెలుగులోకి వస్తున్న ప్రజల కష్టనష్టాలను తప్పనిసరి పరిస్థితుల్లో చెప్పాల్సివస్తున్నా వాటివెనుక దాగిఉన్న అసలు కారణాన్ని మాత్రం చెప్పడం లేదు. దళితులు, మైనార్టీలపై దాడులు, విద్యకాషాయి కరణ, ప్రబలుతున్న నిరుద్యోగం వంటి అంశాల్లోనూ మీడియా పాక్షికంగానే స్పందించిన విషయం తెలిసిందే. పెట్టుబడి ప్రయోజనా లకనుగుణంగా పాలకపార్టీ పట్ల కార్పొరేట్ల వైఖరి మారితే ఈ మీడియా సంస్థల వైఖరి కూడా మారుతుంది. వాస్తవానికి సరళీకరణ ఆర్థిక విధానాల దుష్ఫలితాలపై మొదటినుండి మీడియా శీతకన్నే వేసింది. పెట్టుబడి ప్రయోజనాల కనుగుణంగా అమెరికా అనుకూల వైఖరిని తీసుకుంది. అణు ఒప్పందానికి వ్యతిరేకంగా వామపక్షాలు యుపిఎ నుండి బయటకు వచ్చినపుడు, దేశ వ్యాప్తంగా ప్రచార కార్యక్రమం నిర్వహించినప్పుడు మీడియా స్పందన అంతంతమాత్రమే! అమెరికాకు జూనియర్ పార్ట్నర్‌గా పాలకులు దేశాన్ని మార్చివేస్తున్నా చూసి చూడనట్లు వ్యవహరించడం కూడా కార్పొరేట్ల ప్రయోజనాల పరిరక్షణ కోసమే !

చిన్నారులకు ప్రత్యేక వైద్యం (డైస్)

ప్రభుత్వ వైద్యశాలలో అధునాతన వైద్యం

- జిల్లాలో రెండో డైస్ కేంద్రం ఇక్కడే..
- అంగవైకల్యం కలిగిన శిశువులకు ప్రత్యేక వైద్య సేవలు
- వరుసగా మూడు అవార్డులు సాధించిన జిల్లా వైద్యశాల

చెంగుచెంగున ఎగిరే బాల్యం.. రంగులను గుర్తుపట్టే మనస్తత్వం.. ప్రతి దాన్ని ఏంటీ అని తెలుసుకునే ఉత్సూకత.. సహజంగా ఎదిగే కొద్ది పిల్లల్లో వడవ లాంఛన లక్షణాలు ఇవి అలా జరగకపోతే ఏమవుతుంది. తల్లిదండ్రుల్లో బాధ కలుగుతుంది. మరి దీనికి పరిష్కారం లేదు అనుకుంటున్నారా.. ఆ పరిష్కారానికి మార్గం ఉంది. శారీరక, మానసిక, ఎదుగుదల లేని చిన్నారులకు ప్రత్యేక వైద్యం అందిస్తుంది (డైస్)..

కేంద్ర ప్రభుత్వం సహకారంతో జిల్లా కేంద్రంలో జిల్లా ప్రధాన ఆసుపత్రిలో అనుసంధానంగా ఇటీవల డైస్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. అయితే జిల్లాలో రెండవ డైస్ కేంద్రం ఆత్మకూరు ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో బాల భవిత కేంద్రం ఏర్పాటు చేశారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్


ఆత్మకూరు పురపాలక పరిధిలోని 150 పడకల జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో వైద్యం కోసం నిత్యం ఆత్మకూరు పరిసర ప్రాంతాలే కాకుండా నియోజకవర్గంలోని మండలాలైన ఉదయగిరి, సీతారామపురం, కడప జిల్లా బద్వేల్, మైదుకూరు ప్రాంతాల నుండి కూడా వైద్యం కోసం వచ్చి వైద్య సేవలు పొందుతున్నారు. ప్రతినిత్యం 600 నుండి 800మంది వరకు పేషెంట్లను ఇక్కడ వైద్యం చేస్తున్నట్లు వైద్యులు చెబుతున్నారు. డాక్టర్ శేషారత్నం ఆస్పత్రి సూపర్డెంట్ పర్యవేక్షణలో ఉంటూ ఆస్పత్రి అభివృద్ధికి కృషి చేస్తుంది. ఈ వైద్యశాలలో చర్మ వ్యాధులు, ఊపిరితిత్తుల వ్యాధులు, జనరల్, కంటి వ్యాధులు ఆపరేషన్, జనరల్ సర్జన్, ఇఎన్‌టి, దంత వైద్యశాల మానసిక వ్యాధులు విభాగం, ఆర్థో ప్రతిభాగం గైనకాలజీ, చిన్న పిల్లల వైద్యులు, నవజాతి శిశువుల విభాగం, జిరియా ట్రిక్ వార్డు (వృద్ధులకు) రక్త నిధి కేంద్రం, అన్ని రకాల వైద్య సేవలు ల్యాబ్ ఎక్స్‌రే, ఈసీజీ, క్యాజువాలిటీ ఇలా అనేక సదుపాయాలతో వైద్యశాల రోగులకు అందుబాటులో ఉండి రోగులకు వైద్య సేవలు అందిస్తూ మంచి పేరు ప్రతిష్టలు ఈ వైద్యశాలకు వస్తున్నారు. కంటి సమస్యలు ఉన్నవారికి కంటి విభాగం డాక్టర్ ఈవీఎస్ ఛాన్స్, డాక్టర్ శర్వాణి కంటి పరీక్షలు నిర్వహించి కంటి ఆపరేషన్లు చేయడం జరుగుతుంది. డాక్టర్ బాలాజీ ఊపిరితిత్తులు, జనరల్ ప్రత్యేకమైన చికిత్సలు చేస్తూ రోగుల కు మంచి వైద్యసేవ అందిస్తూ ఉన్నారు. ఈ ఆస్పత్రి వరుసగా మూడుసార్లు అవార్డు సాధించింది. 2018 -19 తొలిసారి అవార్డు సాధించగా, 2020-21, 2021-22 సంవత్సరాలలో రాష్ట్ర స్థాయి కాయకల్ప అవార్డు అందుకోవడం జరిగింది.



ఆత్మకూరు జిల్లా వైద్యశాలలో నిర్మించిన బాలభవిత కేంద్రం (డైస్)

మంది సిబ్బంది అందుబాటులో ఉంటారు.

కంటి ముందు పిల్లల ఆరోగ్యంగా ఉంటే ఆ తల్లిదండ్రులకు ఆ ఆనందానికి అవధులు ఉండవు కానీ మానసికంగా, శారీరకంగా ఎదుగుదల లేని పిల్లలతో అమ్మ నాన్నల బాధ వర్ణణాతీతం. అలాంటివారికి అండగా నిలుస్తుంది జిల్లా బాల భవిత కేంద్రం డైస్. చిన్నారులను అక్కున చేర్చుకుని మామూలు స్థితికి తీసుకుని వచ్చేందుకు వైద్య సేవలు అందిస్తుంది. ప్రభుత్వ ఆసుపత్రులకు ఈ డైస్ కేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుంది. నవజాతి శిశువుల నుండి 18 సంవత్సరాల వయసు కలిగిన శారీరక, మానసిక వైకల్యం కలిగిన చిన్నారులకు ఉచిత వైద్యం ఇక్కడకి వచ్చే చిన్నారులను అమ్మలా లాలించి... ఆటపాటలతో మైమరపించి సమస్యలను పరిష్కరిస్తారు. చిన్నారులకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రాంతం ఆట విడుపు కేంద్రంగా ఉంటుంది. వైద్యానికి అనుగుణంగా ఆట వస్తువులు అందుబాటులో ఉంటాయి. పుట్టుకతో అంగవైకల్యం ఉన్న వారి కోసం ఫిజియోథెరపీ గుండెల్లో రంధ్రం కంటి లోపం వినికిడి లోపం మూర్ఛ వ్యాధి, చర్మ సమస్యలు, ప్రవర్తనా లోపం వృద్ధిమాన్యం మాటలు నేర్చుకోవడంలో ఆలస్యం తదితర వైద్య సేవ లు అందుబాటులో ఉండి వారికి వైద్యులు వైద్య సేవలు చిన్నారులు మామూలు స్థితికి తీసుకురావడం జరుగుతుంది. ప్రతిరోజు 15 నుంచి 20 మంది పిల్లలకు ఈ వైద్య సేవలో వైద్యులు అందిస్తూ వారిని మామూలు స్థితికి తీసుకురావడం చేస్తున్నారు.



చిన్నారికి వైద్యం చేస్తున్న డాక్టర్ రాజేష్



వృద్ధుల కోసం ప్రత్యేక వైద్యం...

జాతీయ వృద్ధుల ఆరోగ్య సంరక్షణ (ఎన్‌సిడి) కేంద్రం ఆస్పత్రిలో ప్రారంభం కావడం మరో విశేషం. 60 ఏళ్ల పైబడిన వృద్ధుల కోసం జరియాట్రిక్ విభాగాన్ని ఏర్పాటు చేసి వృద్ధులకు ప్రత్యేక వైద్యం అందిస్తున్నారు. ఇద్దరు వైద్యులతో అందుబాటులో ఉండి వారికి వైద్య సేవలు అందిస్తుంది.

డైస్ సెంటర్ ఆత్మకూరుకు ఒక వరం

- డాక్టర్ రాజేష్ (డైస్) బాల భవిత కేంద్రం ఆత్మకూరు

అప్పుడే పుట్టిన శిశువు పలు సమస్యలతో ఇబ్బందులు పడుతూ ఉంటారు. ఖరీదైన వైద్యం అందించలేని స్థితిలో ఉండే పేదలైన తల్లిదండ్రులకు ఆత్మకూరు డైస్ కేంద్రం వరం లాంటిది. ముగ్గురు వైద్యులతో పాటు సుశిక్షితులైన ఎనిమిది మంది సిబ్బంది అందుబాటులో ఉంటారు.

మెరుగైన వైద్య సేవలు

డాక్టర్ శేషారత్నం, సూపరింటెండెంట్

జిల్లా ప్రభుత్వ వైద్యశాల ఆత్మకూరు.




ఆత్మకూరు జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నాం. ఈ నేపథ్యంలో చిన్నారులకు, వృద్ధులకు అందించేందుకు ప్రత్యేక విభాగాలతో వార్డులు ఏర్పాటయ్యాయి. జిల్లా కేంద్రం తరువాత ఆత్మకూరులో మాత్రమే డైస్ కేంద్రం అందుబాటులోకి వచ్చింది. జాతీయ ఆరోగ్య మిషన్ లక్ష్యాలను నెరవేర్చేందుకు కృషి చేస్తాం.

23వ వార్డు అభివృద్ధే లక్ష్యం


- దాదాపు రూ.41 లక్షలతో అభివృద్ధి పనులు
- కౌన్సిలర్ చెరుకూరి కామాక్షయ్య నాయుడు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్


వార్డు అభివృద్ధే తన ప్రధాన ధ్యేయంగా, వార్డు ప్రజల అభివృద్ధే తన అజెండాగా 23వ వార్డు కౌన్సిలర్ చెరుకూరి కామాక్షయ్య నాయుడు అడుగులు వేస్తున్నాడు. ఆత్మకూరు పాలక సంఘం చిట్టచివరిగా ఉన్న 23వ వార్డు నెల్లూరుపాలెం ప్రాంతానికి ఓ మంచి నాయకుడు వచ్చాడని ప్రజలు అనుకుంటున్నారు. వార్డు ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ వారి బంధువు లాగా అక్కున చేర్చుకుని అభిమానించడం ఆయన నైజం. అందుకే ఆ వార్డు ప్రజలు ఆయనను అభిమానిస్తూ ఉంటారు. వైసిపి ఏర్పడినప్పటి నుండి దివంగత నేత మాజీమంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డితో తొలినాటి నుండి నడుస్తూ పార్టీ అభివృద్ధికి ఆత్మకూరు మున్సిపల్ వైస్ చైర్మన్ డాక్టర్ శ్రావణ్ కుమార్ సారథ్యంలో వారి అడుగుజాడల్లో నడుస్తూ 23 వార్డు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టి ప్రజలకు చేరువవుతున్నారు. వార్డు పరిధిలో ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీ ప్రాంత ప్రజానీకానికి అవసరమైన తాగునీరు కొళాయిలు ఏర్పాటు చేశారు. నీటి సమస్య లేకుండా 24 గంటలు నీరు అందించేలా కృషి చేశారు. ముస్లిం ఏరియాలో మసీదు వద్ద రూ.10 లక్షలతో సిసి రోడ్లు వేశారు. సుమారు 62 నూతన పింఛన్లు మంజూరు చేయించారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం తీసుకెళ్లి పరిష్కరించడంలో ఆయన ముందుంటారు. 23వ వార్డులో ఉన్న అల్లీపురం గ్రామంలో ఎన్నో ఏళ్లుగా శ్మశానానికి వెళ్లడానికి అడ్డంగా ఇరిగేషన్ కాలువ వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో వార్డు కౌన్సిలర్ కామాక్షయ్య నాయుడు ఆధ్వర్యంలో ఇరిగేషన్ కాలవపై బ్రిడ్జి నిర్మించి శ్మశానానికి వెళ్లడానికి దారి కల్పించారు. అంతేకాకుండా 2019లో దివంగత మాజీమంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి ఎన్నికల పర్యటనలో గిరిజనులకు ఇచ్చిన హామీ మేరకు స్థానిక కౌన్సిలర్ కామాక్షయ్య నాయుడు ఆయన సతీమణీ చెరుకూరి అమరవాణి జ్ఞాపకార్థంగా గౌతమ్‌రెడ్డి గిరిజనులకు ఇచ్చిన హామీ మేరకు రూ.40లక్షలతో రామాలయాన్ని నిర్మించి ఆ హామీని నెరవేర్చారు. ఆయన తల్లిదండ్రులు చెరుకూరి వెంకటప్పనాయుడు, చెరుకూరి సరోజనమ్మ జ్ఞాపకార్థం ప్రయాణికులకు వసతి ఉండాలనే ఉద్దేశంతో నెల్లూరుపాలెం సెంటర్‌లో బస్‌షెల్టర్‌ను నిర్మించారు.



జగనన్న కాలనీలో ఎస్‌టిలకు మైనార్టీలకు 185 జగనన్న కాలనీలు ప్రభుత్వం ద్వారా మంజూరు చేయించి, ఇళ్ల నిర్మాణాలకు అండగా ఉంటూ ఇళ్ల కట్టుబడి చేపడుతున్నారు. అల్లీపురం నెల్లూరు పాలెం ఎస్‌టి కాలనీలో అరుగులు నిర్మాణం చేపట్టారు. అలాగే నెల్లూరుపాలెం నాలుగు రోడ్ల కూడలిలో అన్ని హంగులతో మేకపాటి రాజమోహన్ రెడ్డి, మేకపాటి గౌతమ్ రెడ్డి, విక్రమ్ రెడ్డి సహాయ సహకారాలతో వార్డు పరిధిలో అభివృద్ధికి కృషి చేస్తున్నారు. అదేవిధంగా నెల్లూరుపాలెం సెంటర్‌లో రోడ్డుకి ఇరువైపులా షాపులు నిర్మాణానికి స్థలాల్లో ఏర్పాటు చేయడంతో స్థానికులు వాటిని నిర్మించుకొని ఉపాధి పొందుతున్నారు. ఇలా ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి సహాయ సహకారాలతో ఆత్మకూరు నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుంది. 2024లో మళ్లీ మేకపాటి విక్రమ్‌రెడ్డి గెలవాలని ఆయన ఆకాంక్షిస్తున్నారు.



కామాక్షయ్య నాయుడు తల్లిదండ్రుల జ్ఞాపకార్థంగా నిర్మించిన బస్ షెల్టర్



గౌతమ్‌రెడ్డి చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటిస్తున్న కామాక్షయ్య నాయుడు, మెప్మాసిబ్బంది



గిరిజన కాలనీలో నిర్మించిన రామాలయం

నిత్యం ప్రజలకు అందుబాటులో ఎంపిపి కేత



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి కేత వేణుగోపాల్‌రెడ్డి (ఫైల్)

- సొంత గ్రామానికి అనేక అభివృద్ధి పనులు

- జిల్లా మండలాలధ్యక్షుల అధ్యక్షుడిగా ఎంపిక

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి శ్రేయస్సు కోసం నిరంతరం పనిచేస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తున్నారు ఆత్మకూరు ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి. దివంగత మేకపాటి గౌతమ్ రెడ్డి అనుచరుడుగా పేరుగాంచిన కేత వేణుగోపాల్ రెడ్డి, అసెంబ్లీ ఎన్నికల్లో గౌతమ్ రెడ్డి గెలుపు కోసం రాత్రనక.. పగలనక.. పనిచేసి ఆయన్ను ఎంఎల్‌ఎగా గెలిపించుకున్నారు. పార్టీ స్థాపించినప్పటినుంచి గౌతమ్‌రెడ్డి మనిషిగా ఆయన అడుగుజాడల్లో నడుస్తూ అందరికీ మమేకమయ్యాడు. మాజీమంత్రి గౌతమ్‌రెడ్డి హయాంలో మండలంలోని నారంపేట వద్ద నెల్లూరు - ముంబయి జాతీయ రహదారి వద్ద రూ.22 కోట్లతో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. ఆ క్రమంలో కేత వేణుగోపాల్‌రెడ్డి స్వగ్రామమైన చెర్లోఎడవల్లికి చెందిన బిసి, ఎస్‌సిలకు చెందిన బీడు పొలాలను ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు ఇవ్వడంతో దాదాపు రూ.12 కోట్లు బిసి, ఎస్‌సిలకు ప్రభుత్వం అందజేయడంతో ఆ గ్రామస్తులు లబ్ధిపొందారు. రూ.1 కోటి 80 లక్షలతో చేపడుతున్న నాడు-నేడు పనుల కింద పాఠశాలల రూపు రేఖలు మారబోతున్నాయి. అదే విధంగా గ్రామంలో సచివాలయం, రైతు భరోసా కేంద్రం, ప్రైమరీ హెల్త్ కేంద్రం, పాల కేంద్రానికి రూ.కోటి 10లక్షలతో పనులు చేపట్టారు. రూ.24 లక్షలతో రెండు అంగన్‌వాడీ కేంద్రాలు, కోటి రూపాయలతో సిసి రోడ్ల నిర్మాణాలు, రూ.50 లక్షలతో ఎఫ్‌డిఎఫ్ గ్రావెల్ రోడ్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఇవన్నీ కూడా దివంగత నేత మాజీమంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి, ఎంఎల్‌ఎ విక్రమ్‌రెడ్డిల సహాయ సహకారాలతో ఈ పనులకు శ్రీకారం చుట్టినట్లు ఎంపిపి కేత వేణుగోపాల్‌రెడ్డి తెలియజేశారు.





మేకపాటి సోదరులతో ఎంపిపి కేత వేణుగోపాల్‌రెడ్డి

దాంతో పాటు ఎంపిపి కేత వేణగోపాల్‌రెడ్డికి సేవా గుణంతో పాటు అడిగిన వారికి సాయమందిస్తూ మంచి పేరు తెచ్చుకున్నారు. మండలంలోని గ్రామాలలో మేకపాటి విక్రమ్‌రెడ్డి సూచనలతో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో నాయకులతో, కార్యకర్తలతో సమన్వయం చేసుకొని ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, ప్రజా సమస్యలను తెలుసుకుంటూ, వాటి పరిష్కారానికి గ్రామాలలో రివ్యూ మీటింగ్‌లు పెట్టి అధికారులతో సచివాలయ సిబ్బందితో వలంటీర్లతో సంప్రదించి వారి సమస్యలను పరిష్కరించడంలో దిట్ట. అదేవిధంగా రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి గెలుపు కోసం ఆయన నిరంతర కృషి చేస్తున్నారు.



ప్రజా సమస్యల పరిష్కారానికి సిపిఎం పోరాటం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు ప్రజల సమస్యల కోసం నిత్యం పోరాటాలను సాగిస్తూ సిపిఎం నాయకులు ముందంజలో ఉంటూ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్నారు. అందులో ఆత్మకూరు పట్టణ సిపిఎం పట్టణ కార్యదర్శి డేవిడ్ రాజు, గంటా లక్ష్మీపతి, ఆత్మకూరు నాగయ్య మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ సంధాని, ఎం నాగేంద్ర, ఐద్వా నాయకురాలు గుల్జార్ బేగం ఆధ్వర్యంలో ప్రజల సమస్యల కోసం ఎర్రజెండా చేతబట్టి సమస్యలు పరిష్కరిస్తూ ఉంటారు. ఎక్కడ ప్రజా సమస్యలు ఉంటే అక్కడికి వెళ్లి వారి సమస్యల కోసం పోరాటాలు చేస్తారు. పట్టణంలోని టిడ్కో భవనాలు నిర్మాణం పూర్తయి లబ్ధిదారులకు ఇవ్వకపోవడంతో సిపిఎం నాయకులు వాటిపై పోరుబాట సాగించి లబ్ధిదారులకు ఇల్లు ఇప్పించారు. అనంతరం వాటి మౌలిక వసతుల కోసం అనేక పోరాటాలు చేస్తున్నారు నీటి కోసం కృషి చేసి ఇప్పించడం జరిగింది. అలాగే పట్టణంలో రక్షిత మంచినీరు పథకం ద్వారా వచ్చే మీరు రంగు మారి రావడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్న తరుణంలో సిపిఎం నాయకులు కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి శుద్ధి నీటిని ప్రజలకు అందించేందుకు కృషి చేశారు. పెంచిన విద్యుత్ భారాలను ఉపసంహరించాలని, స్మార్ట్ మీటర్ల ఏర్పాటు రద్దు చేయాలని పోరాటాలు సాగించారు. మణిపూర్‌లో జరుగుతున్న మారణకాండకు వ్యతిరేకంగా న్యాయవాదులతో ప్రజా సంఘాల నాయకులతో భారీ ఎత్తున ప్రజలను కూడగట్టి ర్యాలీ నిర్వహించారు. దేశ రాజధాని ఢిల్లీలో సిపిఎంకు చెందిన హరికిషన్ సింగ్ సుజిత్ భవనంలో తాళాలు వేయడంపై నిరసన తెలియజేశారు. ఇలా పోరాటాలు సాగిస్తూ ప్రజల సమస్యల కోసం నిత్యం ప్రజల్లో ఉంటూ సమస్యలు పరిష్కరిస్తున్నారు.



తాగునీటి సమస్యను పరిష్కరించాలని బాధితులతో కలిసి నిరసన చేపడుతున్న సిపిఎం నాయకులు (ఫైల్)



కార్మికుల సమస్యల పరిష్కారానికి ఆర్ఐ ఖాసీంకు వినతిపత్రం అందజేస్తున్న సిఐటియు నాయకులు డేవిడ్ (ఫైల్)



సూర్జిత్‌సింగ్ భవన్‌కు తాళం వేసిన సందర్భంగా నిరసన చేపడుతున్న సిపిఎం నాయకులు (ఫైల్)

అసంపూర్తిగా నిలిచిన ప్రభుత్వ భవన నిర్మాణాలు





నిర్మాణానికి నోచుకోని ఆర్‌డిఒ, తహశీల్దారు కార్యాలయాలు

- శిథిలావస్థలో ప్రభుత్వ భవనాలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు నియోజకవర్గ డివిజన్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలో వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించి భవనాలు శిథిలమవుతున్నాయి. వాటికి ప్రత్యామ్నాయంగా 2012లో ఆర్‌డిఒ, తహశీల్దార్, ట్రెజరీ మూడు భవనాల నిర్మాణాలకు శ్రీకారం చుట్టినా.. ట్రెజరీ కార్యాలయం మాత్రం పూర్తయింది. మిగతా రెండు భవనాలు నేటికీ పూర్తి కాకపోవడం విమర్శలకు తావిస్తోంది. తహశీల్దార్ కార్యాలయం ఆర్‌డిఒ కార్యాలయాలు బ్రిటీష్ కాలం నాటివి. ఆ రెండు కార్యాలయాలు పరిపాలన అక్కడి నుండే కొనసాగిస్తున్నారు. అవి శిథిలావస్థకు చేరుకోవడం వల్ల గతంలో ఆత్మకూరు శాసనసభ్యులుగా ఉమ్మడి రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రిగా ఆనం రామనారాయణరెడ్డి ఈ సమస్య పరిష్కారానికి ప్రత్యేకంగా చొరవ చూపారు. అప్పట్లో నెల్లూరు, కావలి, డివిజన్ పరిధిలో వివిధ మండలాలకు వేరు చేస్తూ ఆత్మకూరు పది మండలాలు కలిపి ఆత్మకూరు కేంద్రంగా ఆత్మకూరు రెవెన్యూ డివిజన్ కొలువుదీరింది. దాంతో ఆత్మకూరు ఆర్‌డిఒ కార్యాలయం పాత మండల పరిషత్ ప్రాంగణంలో నిర్వహిస్తున్నారు. వీటికి నూతన భవంతులు కలిపి మొత్తం మూడింటిని సమదాయ భవనానికి అంకురార్పణ చేశారు. ఆత్మకూరు తహశీల్దార్ కార్యాలయం ప్రాంగణంలో ఈ మూడు భవనాల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. అయితే నిర్మాణం నింపాదిగా జరుగుతుండడంతో ఈ నిర్మాణాలు ఎప్పటికీ పూర్తవుతాయో అనే సంగతి అర్థం కాని రీతిలో తయారైంది. ట్రెజరీ కార్యాలయం మాత్రం పూర్తయింది. పాత కార్యాలయం నుండి నూతన భవనంలోకి చేరారు. అయితే మిగిలిన ఆర్‌డిఒ, తహశీల్దార్ కార్యాలయాలు ఎప్పుడు పూర్తవుతాయోనని అందరూ వేచి చూస్తున్నారు. వర్షాలు వచ్చినప్పుడు తహశీల్దార్ కార్యాలయం పైకప్పు ఒక పెంకు లేచిపోవడంతో జరుగుతుంది. అలాంటి పరిస్థితుల్లో రికార్డులు తడిచిపోతాయని తాత్కాలికంగా తర్పాలిన్ పట్టలు కప్పి జాగ్రత్త పడుతున్నారు. కార్యాలయంలోని దస్త్రాలు ఎక్కడ తడుస్తాయో అని ఉద్యోగులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. అలాగే ఆర్‌డిఒ కార్యాలయం గతంలో పాతకాలం నాటి మండల సభ మందిరంలో ఆర్‌డిఒ ఛాంబర్ కొనసాగిస్తున్నారు. అదేవిధంగా పాత మండల కార్యాలయంలోని ఇప్పుడు ఆర్‌డిఒ కార్యాలయ సిబ్బంది. తలదాచుకుంటున్నారు. నూతన భవనం ఎప్పుడు పూర్తి అవుతుందా సొంతగూటికి చేరేది ఎప్పుడా అని ఆత్మకూరు రెవెన్యూ డివిజన్ కార్యాలయం నిరీక్షిస్తుంది. ఈ రెండు భవనాలకు మరుగుదొడ్లు లేక అవస్థలు ఎదుర్కొంటున్నారు. ఈ రెండు భవనాలు ఎప్పుడు పూర్తి అవుతాయా అని ఎదురుచూస్తున్నారు. ఇవన్నీ గమనించి సమస్యను పాలకవర్గం అధికారులు పరిష్కరించాలని పలువురు కోరుకుంటున్నారు.



సొసైటీ అభివృద్ధికి కృషి

- సిండికేట్ ఫార్మర్ సొసైటీ ఛైర్మన్ సాన వేణుగోపాల్‌రెడ్డి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు పట్టణంలోని సిండికేట్ ఫార్మర్ సొసైటీ అభివృద్ధికి కృషి చేయడంతో పాటు రైతులకు విశేష సేవలు అందిస్తామని నూతన ఛైర్మన్ సాన వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఇటీవల సిండికేట్ ఫార్మర్ సొసైటీ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేశారు. బ్యాంక్ మేనేజర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక వైసిపి నాయకులు పాల్గొన్నారు. అనంతరం ఛైర్మన్ వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ తాను రైతు కుటుంబం నుండి వచ్చానని రైతు సమస్యలను పరిష్కరించేందుకు ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి సహకారంతో సొసైటీని అభివృద్ధిలో నడిపిస్తానని తెలిపారు. మాజీ సిండికేట్ ఫార్మర్ సొసైటీ ఛైర్మన్ నాగులపాటి ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ మాజీ ఎంపి మేకపాటి రాజమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆదేశాల మేరకు తనకు పదవీకాలం ముగియడంతో వేరొకరికి అవకాశం కల్పించాలని ఉద్దేశంతో తన అనుమతి మేరకు సానా వేణుగోపాల్ రెడ్డిని ఆత్మకూరు సొసైటీ ఛైర్మన్‌గా నియమించడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. తాను ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టినప్పుడు సొసైటీ నష్టాల్లో ఉందని అలాంటి సొసైటీని దాదాపు రూ.50లక్షల ఆదాయం తీసుకొచ్చానని తెలిపారు. ఈ నియోజకవర్గ రైతాంగానికి మెరుగైన సేవలు అందించినందుకు గర్వపడుతున్నానన్నారు. అనంతరం ఛైర్మన్‌లను కార్యవర్గ సభ్యులను శాలువాలు తప్పి పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందించారు. ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు అల్లారెడ్డి ఆనందరెడ్డి, జెసిఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ సిహెచ్ ఆదిశేషయ్య, మున్సిపల్ వైస్ ఛైర్మన్ షేక్ సర్దార్, చెరుకూరు కామాక్షయ్య నాయుడు, నోటి వినయ్ కుమార్ రెడ్డి, ఎస్‌సిసెల్ అధ్యక్షుడు కొండ వెంకటేశ్వర్లు, కొప్పోలు చిన్నపరెడ్డి సయ్యద్ జమీర్, సర్పంచులు మాముడూరు నరసింహులు, ప్రసాద్‌రెడ్డి, తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.



ప్రభుత్వాస్పత్రుల్లో మౌలిక వసతులు కల్పించాలి

- ప్రత్యేక దృష్టి సారించాలని వైద్యాధికారులకు సూచించిన ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్

ఆత్మకూరు నియోజకవర్గంలో ప్రజలకు సేవలు అందిస్తున్న ప్రభుత్వ ఆస్పత్రుల్లో అవసరమైన మౌలిక వసతుల కల్పనపై వైద్యాధికారులు, వైద్యసిబ్బంది ప్రధానంగా దృష్టి సారించాలని, ప్రజలకు నిరంతరం ప్రభుత్వ వైద్యశాలల్లో సేవలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆత్మకూరు నియోజకవర్గ ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నెల్లూరులోని మేకపాటి క్యాంపు కార్యాలయంలో జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ పెంచలయ్య, డిసిహెచ్ ఎస్ రమేష్‌నాథ్, ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ చంద్రశేఖర్, నియోజకవర్గ పరిధిలోని పిహెచ్‌సిల వైద్యులతో ప్రత్యేకంగా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి ఆత్మకూరు నియోజకవర్గంలోని ప్రభుత్వ వైద్యశాలల్లో అవసరమైన మౌలిక సదుపాయాల గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ద్వారా మంజూరు కావాల్సిన ఆరోగ్య పరికరాల, వైద్యసామాగ్రి, అభివృద్ధి పనుల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ వైద్యశాలలకు అవసరమైన వైద్యసామాగ్రి, ఇతర అభివృద్ధి పనులు ప్రభుత్వం తరపున మంజూరు కావాల్సిన మేరకు నివేదికలు అందచేయాలని, మిగిలినవి ఆత్మకూరు డెవలప్‌మెంట్ ఫోరం సహకారంతో సమకూరుస్తామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ విలేజ్ హెల్త్ క్లినిక్‌లు ఏర్పాటు చేస్తున్నారని, దీనిపై వైద్యాధికారులు పర్యవేక్షణ ఉండాలని, అదేవిధంగా ఫ్యామిలి ఫిజీషియన్ నియోజకవర్గంలో ముమ్మరంగా చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పిహెచ్‌సిలలో ప్రస్తుతం ఖాళీగా ఉన్న పోస్టుల వివరాలను జాబితాలను అందచేస్తే రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఖాళీల భర్తీకి సహకరిస్తామని, ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ వైద్యం నిరంతరం అందేలా అందరూ కృషి చేయాలని సూచించారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వివిధ గ్రామాలలో దివ్యాంగులు సదరం సర్టిఫికెట్ల కోసం తమ దృష్టికి తీసుకువస్తున్నారని, ఈ విషయమై ప్రధానంగా దృష్టి సారించాలని కోరారు.

రైతుల అభివృద్ధికి కృషి చేస్తా..

- సొసైటీ ఛైర్మన్‌గా ఎన్నికైన బొమ్మిరెడ్డి రవికుమార్ రెడ్డి



ఛైర్మన్‌ను, ఎంపిపిని సత్కరిస్తున్న నాయకులు (ఫైల్)

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

బట్టేపాడు ప్రాథమిక సహకార సంఘం పరిధిలోని రైతులకు అందుబాటులో ఉండి వారికి అవసరమైన రైతు రుణాలు ఎరువులు సకాలంలో అందించే విధంగా కృషి చేస్తానని బట్టేపాడు సొసైటీ ఛైర్మన్ బొమ్మిరెడ్డి రవికుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఇటీవల మండలంలోని బట్టేపాడు సొసైటీ కార్యాలయంలో నూతన ఛైర్మన్ బొమ్మిరెడ్డి రవి కుమార్ రెడ్డి, కమిటీ సభ్యులుగా బొమ్మరెడ్డి గోపాల్ రెడ్డి, చల్లా వెంకట సుబ్బారెడ్డి ప్రమాణస్వీకారం చేసి బాధ్యతలు చేపట్టారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో కష్టపడిన ప్రతి ఒక్కరికీ గుర్తింపుతో పాటు, వారికి పదవులు కట్టబెట్టడం జరుగుతుందని ఆత్మకూరు ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి అన్నారు. ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో బట్టేపాడులో ఇంటింటికి తిరిగి వారి సమస్యలను తెలుసుకొని సమస్యలు పరిష్కరిస్తున్నారని ఆత్మకూరు మున్సిపల్ వైస్ ఛైర్మన్ డాక్టర్ శ్రావణ్‌కుమార్ అన్నారు. అందువల్లే గ్రామంలో ఎంఎల్ఎ విక్రమ్‌రెడ్డిపై ప్రజలు ప్రత్యేక అభిమానం చెబుతున్నారన్నారు. ఛైర్మన్‌గా బాధ్యతగా స్వీకరించిన రవికుమార్ రెడ్డిని ఎంపిపిని గజమాలతో సత్కరించారు. ఆత్మకూరు సిండికేట్ ఫార్మర్ సొసైటీ ఛైర్మన్ సాన వేణుగోపాల్ రెడ్డి, మాజీ సిండికేట్ ఫార్మర్ సొసైటీ ఛైర్మన్ నాగులపాటి ప్రతాప్ రెడ్డి, వైస్ ఛైర్మన్ సర్దార్, సర్పంచ్ చెరుకూరు చిన్న చెంచయ్య, పెమ్మసాని శ్రీనివాస్ నాయుడు, మాధవరెడ్డి, తదితరులు రవికుమార్‌కు అభినందనలు తెలియజేశారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

- మున్సిపల్ వైస్ ఛైర్మన్ డాక్టర్ కెవి శ్రావణ్‌కుమార్



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

విద్యార్థులు చదువులతో పాటు క్రీడల్లో రాణిస్తే బంగారు భవిష్యత్తు వారికి లభిస్తుందని, పాఠశాల స్థాయి నుంచే ప్రతి ఒక్కరూ క్రీడలపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచి అత్యుత్తమంగా రాణించాలని మున్సిపల్ వైస్ ఛైర్మన్ డాక్టర్ కెవి శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం జాతీయ దినోత్సవం పురస్కరించుకుని ఆత్మకూరులోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో విద్యార్థినులకు 25 జతల క్రీడా జెర్సీలను స్వంత నిధులతో అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ ఛైర్మన్ డాక్టర్ కెవి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ జాతీయ క్రీడా దినోత్సవం భారత హాకీ క్రీడాకారుడైన ధ్యాన్ చంద్ గౌరవ సూచికంగా ఆయన పుట్టిన రోజున జరుపుకుంటామని తెలిపారు. ఆయన క్రీడల్లో విశేషంగా రాణించి మన దేశానికి కీర్తి ప్రతిష్టలు తీసుకొచ్చారన్నారు. మూడు ఒలంపిక్ పతకాలు సాధించిన ధ్యాన్ చంద్‌ను దేశంలోని ప్రతీ క్రీడాకారుడు స్ఫూర్తిగా తీసుకుని ఎదగాలని సూచించారు. ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఎల్లప్పుడూ ముందుంటారని, ఆయన స్ఫూర్తితో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మున్సిపల్ వైస్ ఛైర్మన్ షేక్.సర్దార్, సయ్యద్ జమీర్ బాషా, కొప్పోలు చిన్నపరెడ్డి, ప్రసాద్, ముజీబుల్లా, మల్లిక ఇందిరమ్మ, తెలుగు ఉపాధ్యాయులు కాటంరెడ్డి జనార్ధన్‌రెడ్డి, తదితర టీచర్లు పాల్గొన్నారు.

ఆత్మకూరు యువ కెరటం విక్రమ్ రెడ్డి..

- ఆయనమార్గం అనుసరణీయం
- ఆయన ఆలోచన ప్రశంసనీయం
- ఆత్మకూరులో మేకపాటి మార్కు పాలన
- అభివృద్ధి చేసే దిశగా ఆత్మకూరు డెవలప్‌మెంట్ ఫోరం
- రాజకీయాలకు కొత్త అయినా అభివృద్ధిలో ముందంజ


సమస్యలను అడిగి తెలుసుకుంటున్న ఎంఎల్ఏ విక్రమ్‌రెడ్డి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఓనమాలు తెలియని ఓ వ్యక్తి తన చదువుకున్న ఉన్నత చదువులతో నేర్చుకున్న విషయాలను పేద బడుగు బలహీన వర్గాల ఆర్థికాభివద్ధికి దోహదపడేలా చేసి నియోజకవర్గాన్ని అన్ని కోణాల్లో ముందంజలో నిలవడంలో మేకపాటి విక్రమ్ రెడ్డి విజయం సాధించారని అనడంలో అతిశయోక్తి లేదు. రాజకీ యాలలో తలపండిన నాయకులు సైతం చేయలేని ఆలోచించలేని విధంగా విక్రమ్ రెడ్డి తన నిర్ణయాలు ఆలోచనలతో మెట్ట ప్రాంతమైన ఆత్మకూరు నియోజకవర్గంను అన్ని కోణాల్లో ముందంజలో నిలిపి రాజకీయ పండితులతో శభాష్ అనిపించుకుంటున్నారు. విక్రమ్ రెడ్డి పనితీరును ముఖ్యమంత్రి ,మంత్రులు సైతం ప్రశంసించడం అందుకు నిదర్శనం. 2014 నుంచి ఈ నియోజకవర్గంలో మేకపాటి వారి శకం ప్రారంభమైంది. ఎమ్మెల్యేగా మంత్రిగా కీర్తిశేషులు మేకపాటి గౌతమ్ రెడ్డి తన మార్కు రాజకీయాలతో నియోజకవర్గాన్ని అభివద్ధి పథంలో ముందుకు నడపాలని ప్రయత్నించారు. ఆయన అకాల మరణం తర్వాత బరువెక్కిన గుండెలతో విలపిస్తున్న ఈ నియోజకవర్గ ప్రజల ఆశలు ఆశయాలు అనుగుణంగా మేకపాటి వంశాంకురం మేకపాటి విక్రమ్ రెడ్డి పోటీ చేసి అత్యధిక మెజార్టీతో విజయం సాధించడం ఈ ప్రాంత ప్రజల విజయంగా అభివర్ణించక తప్పదు.. ఉన్నంతగా ఆలోచించేవారు మహోన్నత ఆశయాలతో సాగితే ఆ మార్గం అందరికీ అనుసరణీయం అనేది చరిత్ర చెప్పిన నిజం ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యునిగా సంవత్సర కాలం బాధ్యత స్వీకరించిన శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి అభివద్ధి సంక్షేమం కోసం ఆయన అనుసరిస్తున్న మార్గం ఆయన చేస్తున్న ఆలోచనలు ప్రశంసనీయమంటూ అందరూ ప్రశంసిస్తున్నారు. ఆత్మకూరు నియోజవర్గమే ఉద్దండులైన రాజకీయ నాయకులు పాలన సాగించారు. ఎంతో అభివద్ధి చేశారో.. వారి హయాం ముగిసింది. నూతన తరం ప్రవేశించింది. నియోజకవర్గంలో విద్య,వైద్యం, వ్యవసాయం, బాగా విస్తరించింది. కీర్తిశేషులు మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి హఠాన్మరణంతో ఒక్కసారిగా స్తబ్దుగా మారిన ఆత్మకూరు నియోజకవర్గ అభివద్ధి ఆయన సోదరుడు మేకపాటి విక్రమ్ రెడ్డి ప్రస్తుతం అనుసరిస్తున్న వినూత్నమైన ఆలోచనలతో సరికొత్త విధానాలతో మళ్లీ వేగం పుంజుకుంది. మద్రాసు (ఇప్పటి చెన్నయ్) లోని ప్రతిష్టాత్మకమైన ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఐఐటి) నుండి సివిల్ ఇంజినీర్ లో అండర్ గ్రాడ్యుయేషన్ నుంచి యునైటెడ్ స్టేట్ లోని టెక్సాస్‌లో మాస్టర్స్ అభ్యసించి దేశానికి వచ్చిన విక్రమ్ రెడ్డి తన తండ్రి మాజీ పార్లమెంటు సభ్యుడు మేకపాటి రాజమోహన్ రెడ్డి స్థాపించిన కేఎంసి గ్రూపులో తన పని ప్రారంభించారు. ఆయన శ్రమ కార్పొరేట్ తెలివితేటలతో కేఎంసిని దేశంలోని ప్రముఖ నిర్మాణ సమూహాలలో ఒకటిగా మార్చారు. తన సోదరుడు కీర్తిశేషులు మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి హఠాన్మరణంతో ఆయన స్థానంలో మేకపాటి కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆశీర్వాదంతో ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులుగా ఉప ఎన్నికల బరిలో నిలిచి 82,888 ఓట్ల భారీ మెజార్టీతో విజయం సాధించారు. ఆయన శాసనసభ్యునిగా గెలిచిన నాటి నుంచి ప్రభుత్వ కార్యక్రమాలు నిర్వహణ దగ్గర నుంచి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన గడప గడపకు మన ప్రభుత్వం ద్వారా ఇప్పటివరకు నియోజకవర్గంలోని దాదాపు 100కు పైగా పంచాయతీల్లో ముమ్మరంగా పర్యటించారు. ఈ సమయంలో పలు ప్రాంతాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. ప్రభుత్వ అభివద్ధికి తోడుగా మనం ఏం చేయాలన్న ఆలోచనతో సమస్యలను శాశ్వత పరిష్కారం చేయాలనే సంకల్పంతో తనల ఆలోచించే నియోజకవర్గానికి చెందిన వేరే నగరాల్లో ఉంటున్న ఎన్ఆర్ఐ లను ప్రముఖుల అందరిని భాగస్వాములు చేసి ఆత్మకూరు నియోజక వర్గాన్ని శాశ్వత అభివద్ధి వైపు నడిపించాలని సంకల్పించారు. ఆయన ఆలోచనలోంచి పుట్టిందే ఆత్మకూరు డెవలప్మెంట్ ఫోరం (ఏడిఎఫ్) ఆత్మకూరు నియోజకవర్గంలో శాశ్వత అభివద్ధికి అందరం సమిష్టిగా భాగస్వాములు కావాలనే మహోన్నత ఆశయంతో ఈ ప్రాంత ప్రజల దశ దిశ మార్చాలని సంకల్పంతో తొలిగా తన కుటుంబం నుంచే రూ.10 కోట్లను ఏ డిఎఫ్‌లో డిపాజిట్ చేసి మేకపాటి వారి దాతత్వాన్ని చాటుకున్నారు. అంతటితో ఆగలేదు. అనేకమంది పరిశ్రమ కవితలను విద్యావంతులను ఎన్నారైలను నాయకులను ఈఏడిఎఫ్ లో భాగస్వాములను చేశారు. ఇందులో భాగంగా తొలి పనిగా నియోజకవర్గ కేంద్రమైన ఆత్మకూరులో కీర్తిశేషులు మహానేత మేకపాటి గౌతమ్ రెడ్డి పేరున మున్సిపల్ బస్టాండ్ నిర్మాణానికి శ్రీకారం చుట్టి పూర్తి చేశారు. నియోజకవర్గ కేంద్రానికే తల మానికంగా నిర్మించిన ఈ మున్సిపల్ బస్టాండ్ నిర్మాణం ఆధునిక హంగులతో రాష్ట్రానికి రోల్ మోడల్‌గా తీర్చిదిద్దారు. ప్రస్తుతం ప్రజలకు పూర్తి స్థాయిలో అందుబాటులోకి వచ్చింది. ఇటీవలే ఈ బస్టాండ్ నుంచి సుదూర ప్రాంతాలైన బెంగుళూరు , హైదరాబాదు , లాంటి నగరాలకు ఏసి బస్సులను కూడా ఎమ్మెల్యే మేకపాటి ప్రారంభించడం విశేషం. అత్యున్నత విలువలు కలిగిన విద్యావంతుడు అయిన మేకపాటి విక్రమ్ రెడ్డి నియోజక వర్గంలో అభివద్ధికి ఏడిఎఫ్ ద్వారా ఇప్పటికే


ఎంఎల్ఎకు హారతి ఇస్తున్న మహిళ

పలు కార్యక్రమాలు చేపడుతున్నారు. విద్యారం గంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దాలని ఆశయంతో డిజిటల్ క్లాస్ రూములు, లైబ్రరీలు ఏర్పాటు చేయిస్తున్నారు.ఈ సంవత్సరానికి 100 డిజిటల్ క్లాస్ రూమ్ లో ఏర్పాటుకు ఏడీఎఫ్ అంకురార్పణ చేసింది. ఆత్మకూరు నియోజకవర్గం లో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనకు అవసరమైన నైపుణ్యాభివద్ధిని అందిం చేందుకు అవసరమైన శిక్షణ అంది స్తున్నారు. అంతేకాక జాబ్ మేళాల నిర్వహణతో 700 మందికి పైగా ఉద్యోగ అవకా శాలు కల్పించారు. మన ప్రాంతాన్ని మన మే అభివద్ధి చేసుకుందామనే సత్సం కల్పానికి అందరం సమిష్టి భాగస్వామ్యం కావాలని వివిధ నగరాలలో వ్యాపారాలు, ఉద్యోగులు ఉన్నత స్థాయిలో ఉన్న వ్యక్తులను ఒకే తాటిపైకి తెచ్చి నియోజక వర్గ దశ దిశ మార్చేలా ప్రణాళికలు రచిస్తు న్నారు. ఆత్మకూరు డెవలప్మెంట్ ఫోం ంను మరింత విస్తరింపచేయాలనే ఉద్దేశంతో ఆగస్టు 6న బెంగళూరు చాప్టర్‌ను ప్రారంభించి అక్కడ ప్రముఖులతో మాట్లాడారు త్వరలోనే హైదరాబాద్, చెన్నయ్ నగరాల్లో ఏడిఎఫ్ ను మరింత విస్తతం చేసే నియోజకవర్గం సమగ్రాభివద్ధికి ప్రణాళికలు సిద్ధం చేసుకుం టున్నారు. ఆవిధంగా నియోజకవర్గాన్ని అభివద్ధి చేయడానికి స్థానిక ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి ఈ విధంగా అడుగులు వేస్తున్నారు.

మరుగుదొడ్లు లేక ఇక్కట్లు... అవస్థల్లో ప్రయాణికులు.... పట్టించుకోని అధికారులు.....

ప్రజాశక్తి-మర్రిపాడు

నిత్యం ప్రయాణికులతో రద్దీగా ఉండే నెల్లూరు ముంబై జాతీయ రహదారిపై మర్రిపాడు నాలుగు రోడ్ల కూడలిలో ప్రయాణికులకు మరుగుదొడ్లు లేకపోవడంతో ప్రయాణికులతో పాటు స్థానిక మహిళా వ్యాపారస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నెల్లూరు ముంబై జాతీయ రహదారి కావడంతో నిత్యం వందలాది వాహనాలు రద్దీగా తిరుగు తుంటాయి. మండలం చుట్టుపక్కల గ్రామాలు, మండల కేంద్రానికి అధిక సంఖ్యలో మహిళలు వస్తుండడంతో అవస్థలు పడుతున్నారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న వ్యాపార దుకాణాలు అభివద్ధి చెందుతున్నాయి. దుకాణాలలో వస్తువులు కొనుగోలుకు వచ్చిన మహిళలు, ఇతర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు మూత్ర విసర్జన చేయాలంటే నరకయాతన అనుభవించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రతిరోజూ రాత్రి పగలు కర్నూలు, అనంతపురం, గుంతకల్లు, కడప జిల్లాల నుంచి నెల్లూరు, మద్రాస్‌కు ప్రత్యేకంగా బస్సులు వస్తుంటాయి. ఆ సమయంలో బస్టాండ్ కూడలిలో బస్సులు నిలిపినప్పుడు సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన ప్రయాణికులు మూత్ర మలవిసర్జన చేయాలంటే మరుగుదొడ్లు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. బస్సులు నిలిచే చోట బస్ షెల్టర్ లేకపోవడంతో ఎండలకు, వర్షాకాలం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రయాణికులు తమ ప్రాంతాలకు వెళ్లే బస్సులు వచ్చే వరకు దుకాణాలు ముందు నిల్చొని అవస్థలు పడుతున్నామని ప్రయాణికులు వాపోతున్నారు.

బీడు భూములుగా మారిన సాగు భూమి..

- పూడిపోతున్న పంట కాలువలను రక్షించాలి
- నీరందక 300 ఎకరాలు బీళు ్లగా మారిన భూమి

- ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు నియోజకవర్గం పరిధిలోని సాగు భూములకు చివరి ఆయకట్టువరకు నీరు అందిస్తామని కీర్తిశేషులు మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి ఆత్మకూరు నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన మాటకు ఆచరణకు కరువైందని అన్న గౌతమ్ రెడ్డి ఇచ్చిన మాట శిరోధార్యంగా పనిచేస్తానన్నారు. ఎన్నికల్లో గెలిచిన మేకపాటి విక్రమ్ రెడ్డి దిశగా పనిచేస్తే ఆత్మకూరు మున్సిపాలిటీ రెండవ వార్డు పరిధిలోని వెంకట్రావుపల్లి రైతుల భూములు గత రెండు సంవత్సరాల నుంచి సుమారు 3 ఎకరాలు బీడు భూములుగా మారాయని, జిల్లా కౌలు రైతు సంఘం ఉపాధ్యక్షులు గంటా లక్ష్మీపతి, ఏపీ రైతు సంఘం ఆత్మకూరు మండల ప్రధాన కార్యదర్శి లక్కు కష్ణ ప్రసాద్ లు ఆరోపిస్తున్నారు.

. సుమారు నూరు సంవత్సరాల క్రితం ఆత్మకూరు చెరువు నిర్మాణం ఏర్పాటు జరిగిందని మన పూర్వీకులు చెబుతుంటారు. ఆనాడు రాయల కాలంలో రైతుల ఇబ్బందులను గుర్తించి సాగు,తాగునీరు


లలుగు కాలువను పరిశీలిస్తున్న రైతు సంఘం నాయకులు

నిర్మాణం జరిగింది. 6 పంట కాలువలు ప్రధానంగా ఏర్పరిచి వాటి తూములు నిర్మించారు. వాటి ద్వారా సాగునీరు వస్తూ చెరువుకు ఎక్కువగా నీరు చేరుతున్నాయి. చెరువు పూర్తిగా నిండినప్పుడు మిగులు జలాలకు పోయేందు కోసం ప్రత్యేకంగా అలుగు కాలువలను వాసిలి చెరువులోకి లింకు చేస్తారు. మిగులు జలాలు కాలువలు 1000 సంవత్సరాల క్రితమే ఆ టెక్నాలజీ ఏర్పాటు చేయడం జరిగింది. ప్రస్తుతం టెక్నాలజీ అభివద్ధి చెందిన తర్వాత ఆత్మకూరు పట్టణంలో ఇవాళ కేవలం మూడు తూములు మాత్రమే వ్యవసాయానికి అనువుగా మారాయి. ఈ మూడు తూములలో కూడా పంట కాలువలు ఆక్రమణలకు గురై పూడిక తీయకపోవడంతో కాలువలు 70-80 అడుగులు వెడల్పు ఉండేటటువంటి కాలువలు ఇప్పుడు కనీసం 10 అడుగులు కూడా లేని పరిస్థితి నెలకొంది. ఈ కాలువల వెంబడి రియల్ ఎస్టేట్ ఆక్రమణలకు గురై కాలువల ఆక్రమించుకొని ఈరోజు నరసాపురం, వెంకట్రావుపల్లి, ఆత్మకూరు పంటవీధి రైతులకు సంబంధించినటువంటి పొలాలు పండే పరిస్థితి కూడా కరువైంది. ప్రభుత్వం అనాలోచితంగా ఆత్మకూరు చెరువు ప్రజలు మూడవ నెంబర్ తూము కాలువను స్ట్రామ్ కెనాల్ వాటర్‌గా మార్చి అసంపూర్తిగా ఆపేశారు. దీని ప్రభావం మురుగు కాలువగా


పూడిపోయినపంట కాలువను పరిశీలిస్తున్న రైతు సంఘం నాయకులు

మారిపోయే పరిస్థితి ఏర్పడింది. మూడు కిలోమీటర్ల మేర సుమారు 15 అడుగులు వెడల్పుతో కాలువ నిర్మాణం జరిపారు. ఇప్పుడు అది మురుగు నీరు ఏర్పడి సుమారు 200 ఎకరాలు సాగుభూమి పనికిరాకుండా పోయింది. ప్రధానంగా మిగులు జలాల కాలువ వెంకటరావుపల్లి, ఇంటిగ్రేటెడ్ హాస్టల్ దగ్గర నుంచి పూర్తిగా పూడిపోయింది. 12 మీటర్ల వెడల్పు లోతున్న వాసిలి చెరువులోకి లింకుగా చేసినటువంటి కాలువ పూర్తిగా పూడిపోయింది. గత మూడు సంవత్సరాల అనేక పర్యాయాలు రైతులు ఇరిగేషన్, రెవెన్యూ శాఖల అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోవడంలేదని ఆవేదన చెందారు. జగనన్నకు చెబుదాం ద్వారా ఫిర్యాదు చేసినప్పటికీ ఫలితం శూన్యమని ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న వర్షాకాలంలో స్థానిక శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి కాలువల పూడిక తీత ఆక్రమణలు తొలగింపు పై చర్యలు తీసుకొని రైతులకు న్యాయం చేయాలని వారు కోరారు.

బస్టాప్ లేక ప్రయాణికుల అవస్థలు..

- చోద్యం చూస్తున్న అధికారులు

ప్రజాశక్తి-మర్రిపాడు

మండల కేంద్రంలోని నాలుగు రోడ్ల కూడలిలో నెల్లూరు ముంబై జాతీయ రహదారి 65కు సంబంధించిన అధికారులు రోడ్ల నిర్మాణం జరిగే సమయంలో అడ్డగోలుగా వ్యవహరించారు. గ్రామాల పేర్లు తప్పులే కాదు, బస్ షెల్టర్ల నిర్మాణంలోనూ ఏకపక్షంగా వ్యవహరించారు. అప్పట్లో జాతీయ రహదారిని పర్యవేక్షించే అధికారులు పట్టించుకోలేదు. ఫలితంగా బస్టాండ్ కు దూరంగా నిర్మించిన బస్ షెల్టర్ ప్రయాణికులకు ఉపయోగం లేకుండా పోయింది.


నాలుగు రోడ్ల కూడలిలో జాతీయ రహదారికి ఇరువైపుల ఉన్న దుకాణాల ముందు నిల్చోవాల్సి వస్తుంది. బస్సులు నిలిచే ప్రదేశంలో షెల్టర్ నిర్మించలేదు. ఈ జాతీయ రహదారిపై దూర ప్రాంతాలకు ప్రతి అరగంటకు బస్సులు, భారీ వాహనాలు ప్రయాణిస్తుంటాయి. దూర ప్రాంతాల నుంచి అర్ధరాత్రి బస్సు దిగిన ప్రయాణికులు ఉండేందుకు బస్ షెల్టర్ లేక అవస్థలు పడుతున్నారు. మండలం నాలుగు వైపుల నుంచి దూర ప్రాంతాలకు వెళ్లేందుకు ప్రయాణికులు అధిక సంఖ్యలో వస్తుంటారు. జాతీయ రహదారి వెంట మండల కార్యాలయాలు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలున్నాయి. దూర ప్రాంతాల నుండిబస్సు దిగిన ప్రయాణికులు ఎండలో గెలవాల్సిందే. వర్షం వచ్చిన తడవక తప్పదు. ఎండ వానకు ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. పదుల సంఖ్యలోవాహనాల రాకపోకలు సాగించే మర్రిపాడులో బస్ షెల్టర్ అవసరమైన ప్రదేశంలో ఎందుకు లేదనేది ప్రతి ఒక్కరి నోట వినిపించే మాట. జాతీయ రహదారి అధికారులు తప్పిదాలతో బ్రాహ్మణపల్లి, కదిరి నాయుడు పల్లి, డి సి పల్లి, పొంగూరు కండ్రిగ, ప్రాంతాలలో బస్టాండ్‌కు దూరంగా బస్ షెల్టర్ లు నిర్మించారు. ఏ ఒక్కరికి ఉపయోగపడటం లేదు.



బస్టాండ్ లేని దృశ్యం

అభివృద్ధికి ఆమడ దూరంలో పంచాయతీలు..

- ఎక్కడ వేసిన గొంగళి అక్కడే..



మురుగుతో నిండిన కాలువ


ప్రజాశక్తి-మర్రిపాడు : గ్రామ పంచాయతీల్లో నెలకొన్న సమస్యలతో ప్రజలు తల్లడిల్లుతున్నారు.చిన్న చిన్న సమస్యలు కూడా పరిష్కారం కాకపోవడంతో సతమతమవుతున్నారు.చేతిలో చిల్లి గవ్వ లేకుండా ఎలా పనులు చేయాలా అని సర్పంచ్‌లు తలపట్టుకుంటున్నారు. కొత్తగా ఎన్నిక కావడంతో ప్రజలు అడిగే ప్రశ్నలకు సమాధానం దా ట వేయాల్సిన పరిస్థితి నెలకొందని పలువురు సర్పంచులు వాపోతున్నారు.పంచాయతీలకు ప్రతి సంవత్సరం కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సంఘం నిధులను మంజూరు చేస్తుంది.వీటితోనే గ్రామ పంచాయతీలు పారిశుధ్యం,తాగునీటి నిర్వహణ, తదితర పనులు చేస్తుంది.ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీలకు వేసిన ఆర్థిక సంఘం నిధులను మళ్లించడంతో అత్యవసర పనులు చేసేందుకు ఆర్థిక ఇబ్బందులు ఎదురు కావడంతో పల్లె ముంగిట సమస్యలు మోగిస్తున్నాయి. దాంతో సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు ఇప్పటి వరకు చేసిన ఖర్చులు తీసుకునేందుకు అవకాశం లేకుండా పోయింది. మళ్లీ పెట్టుబడులు పెట్టే పరిస్థితి తమ వద్ద లేదని గగ్గోలు పెడుతున్నారు.చిన్న చిన్న సమస్యల పరిష్కారానికి ఇబ్బందులు తప్పడంలేదనీ అధికారులు సర్పంచ్లు వాపోతున్నారు. ఇబ్బందులు..పంచాయతీలకు కేంద్రప్రభుత్వం మంజూరు చేసిన 15వ ఆర్థిక సంఘం నిధులు నిబంధనల ప్రకారం స్థానిక సమస్యలను పరిష్కరించేందుకు ఖర్చు చేయాల్సి ఉంది. వాటిని రాష్ట్ర ప్రభుత్వం మళ్లించడంతో సర్పంచులు అధికారులు ఇబ్బందులు పడుతున్నారు. పారిశుధ్య పనుల నిర్వహణ, కాలువలో పూడిక తీత పనులు అంతంత మాత్రంగానే సాగుతున్నాయి. కార్మికులకు నాలుగు నెలలుగా జీతాలు ఇవ్వని పరిస్థితులు కొన్ని ప్రాంతాలలో నెలకొన్నాయి. చెత్తాచెదారం తొలగించక పోవడంతో దుర్వాసన వెదజల్లుతూ దోమల వ్యాప్తి పెరిగి రోగాల బారిన పడుతున్నామని ప్రజలు వాపోతున్నారు. వెలగని వీధిదీపాలు స్థానంలో కొత్తవి వేసేందుకు నిధులు లేక కొన్ని గ్రామాలు అంధకారంలో ఉన్నాయి. తాగునీటి పైపు లైన్ మరమ్మతులు, మంచి నీటి ట్యాంకులు శుభ్రం చేసే అవకాశం లేకుండా పోయింది.గ్రామాలలో బ్లీచింగ్ చల్లలేని పరిస్థితి నెలకొంది.కొన్ని గ్రామ పంచాయ తీల్లో సర్పంచులు తమ సొంత డబ్బునులేదా అప్పు తెచ్చుకొనో ఖర్చు చేయాల్సిన పరిస్థితి నెలకొంది

గడప గడపకు మనప్రభుత్వం...

విజయవంతంగా

ప్రజాశక్తి-మర్రిపాడు

ప్రజల సమస్యలను తెలుసుకొనివాటిని పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి విజయవంతంగా కొనసాగిస్తున్నారు. 17గ్రామ సచివాలయాలు ఉండగా ఇప్పటికే ఆయన 14సచివాలయాల పరిధిలోని ప్రతి గడపకు వెళ్లి ప్రజలతో మమేకమై ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు గూర్చి అడిగి తెలుసుకున్నారు.వెళ్లిన ప్రతి గ్రామంలో ఎమ్మెల్యే కు గ్రామస్తులు పూలు చల్లి మంగళ హారతులతో ఘన స్వాగతం పలుకుతున్నారు. గడప గడపకు కార్యక్రమంలో ఇర్లపాడులో గ్రామస్తులు పలు సమస్యలను ఆయన దష్టికి తీసుకొచ్చారు. ముఖ్యంగా తాగు నీటికి తీవ్ర అవస్థలు పడుతున్నామని ఎమ్మెల్యేకు వివరించడంతో వెంటనే సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సచివాలయం పరిధిలో కోట్లాది రూపాయలు సంక్షేమం, అభివద్ధి చేశామని, అత్యవసర పనుల నిమిత్తం సచివాలయం పరిధిలో 20 లక్షల రూపాయలు మంజూరు చేశారు. పడమటి నాయుడు పల్లిలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో గ్రామస్తులు ఆనం సంజీవరెడ్డి సోమశిల హై లెవెల్ కెనాల్‌లో ముంపునకు గురవుతుండగా భూ సర్వే జరపలేదని అధికారులు పట్టినట్లుగా


ప్రజలకు అబివాదం చేస్తున్న ఎంఎల్ఎ విక్రమ్‌రెడ్డి

వ్యవహరిస్తుండడంతో ఎటూ తేలక అభివద్ధిలో గ్రామం వెనుకబడిందని ఎమ్మెల్యే ముందు వాపోయారు. స్పందించిన ఆయన నెలలోపు కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌ను గ్రామానికి వస్తారని ప్రజలకు హామీ ఇచ్చారు. గ్రామ సమస్యలను కలెక్టర్‌కు వివరించగా వెంటనే ఆయన గ్రామానికి వెళ్లి గ్రామస్తులతో సమావేశం నిర్వహించి వారి సమస్యలను విని త్వరగా పరిష్కరించేందుకు కషి చేస్తామన్నారు.

గడపగడపకు వెళ్లిన ఎమ్మెల్యే విక్రమ్ రెడ్డి అవ్వ తాతలను పలుకరించి నెల నెలా పింఛన్ అందుతుందో లేదోనని అడిగి తెలుసుకున్నారు. గడపగడపకుమన ప్రభుత్వం కార్యక్రమంలో తిరుగుతున్న ఎమ్మెల్యేకు ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలివెంగయ్య సోమశిల హై లెవెల్ కెనాల్ పనులు త్వరగా పూర్తయ్యేందుకు కషి చేయాలని వినతిపత్రం అందజేశారు. ఇప్పటికే 12 ఏళ్లు పూర్తయింది. గత ప్రభుత్వ హయాంలో కొన్ని పనులు చేయగా ప్రభుత్వం మారడంతో హై లెవెల్ కెనాల్ పనులు మందకోడిగా సాగుతున్నాయని, పనులు పూర్తి చేసి మండల ప్రజలకు సాగు తాగునీరు అందించాలని ఎమ్మెల్యేను కోరారు. భీమవరం గ్రామానికి చెందిన ఓ కుటుంబం తన కుమారుడు అనారోగ్యంతో చెన్నయ్‌లోనే రెయిన్‌బో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని, మెరుగైన వైద్యం చేయించుకునేందుకు ఆర్థిక స్తోమత లేదని ఎమ్మెల్యేకు వివరించారు. స్పందించిన ఆయన ముఖ్యమంత్రి సహాయ నిధి నుండిరూ 1.50 లక్షలను మంజూరు చేయించారు. పెద్ద మాచనూరు గ్రామానికి చెందిన రమాదేవి పిడుగుపాటుకు గురై మతి చెందింది. గ్రామానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి చిన్నారులకు ఆర్థిక సహాయం చేసి భవిష్యత్తులో తాను అండగా ఉంటానని పిల్లలకు హామీ ఇచ్చారు.మండలంలో రెవెన్యూ సమస్యలు అధికంగా ఉండడంతో వాటి సమస్యను పరిష్కరించేందుకు ఎమ్మెల్యే విక్రమ్ రెడ్డి ప్రత్యేక ప్రణాళికను రూపొందించారు. బ్రాహ్మణపల్లిలోని తన స్వగహంలో సమావేశం ఏర్పాటు చేసి ఆత్మకూరు రెవెన్యూ డివిజనల్ అధికారి కరుణకుమారి, ఆత్మకూరు, ఉదయగిరి నియోజకవర్గాల తహశీల్దార్లు, ఎంపీడీఓలతో సమావేశం నిర్వహించారు. వందేళ్ల అనంతరం రీ సర్వే ప్రక్రియ చేపడుతుండడంతో గ్రామాల్లో కొంత మంది రైతులకు ఉపయోగపడడంతోపాటు నష్టం కలిగే అవకాశాలు ఉన్నాయన్నారు. ప్రతి వాలంటీర్ ప్రతి గడపకు వీఆర్వోతో కలిసి వెళ్లి సమస్యల జాబితాను రూపొందించి తమకు అందజేయాలని కోరారు. రైతులు ఎన్నో ఏళ్లుగా చుక్కల భూముల సమస్యలతో అల్లాడుతుండగా వాటిని పరిష్కరించామన్నారు. ఏఎస్ పేట మండలం, అనుమసముద్రం గ్రామంలో వాలంటీర్లుగా విధులు నిర్వహిస్తూ మతి చెందిన రెండు కుటుంబాలకు సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.5 లక్షల చెక్కును తమ స్వగహంలో కుటుంబ సభ్యులకు అందజేశారు. ప్రతి పంచాయతీలో నాయకులు రోడ్ల సమస్యలను వివరించగా సీసీ రోడ్లను మంజూరు చేశారు. మండల అభివద్ధి కోసం అహర్నిశలు కషి చేస్తామన్నారు.


గడప గడప కార్యక్రమంలో పాల్గొన్న ఎంఎల్ఎ విక్రమ్‌రెడ్డి

అంతరించిపోతున్న పిచ్చుకలు..

ఇళ్లలో సహజీవనం

గ్రామాల్లో రైతన్నలకు నేస్తాలు

సెల్ టవర్లు వాటికి మరణ శాసనాలు.

ప్రజాశక్తి-మర్రిపాడు

మర్రిపాడులో ఉదయాన్నే పక్షుల కిలకిలరాగాలు వింటుంటే ఎంతో ఆహ్లాద కరంగా ఉంటుంది. పిచ్చుకలు తమ రక్షణ కోసం గడ్డితో నిర్మించుకున్న గూడును చూస్తే ఆశ్చర్యకరంగా ఉంటుంది.


ఒకనాడు ఎక్కడ చూస్తే అక్కడ కనిపించిన ఊరపిచ్చుకలు ఇప్పుడు కనిపించడంలేదు.పక్షి జాతుల్లో అతి చిన్న ప్రాణి పిచ్చుక.పల్లెల్లో ఇంటి ముంగిట, గోడల పైన చెట్ల పైన ఎగురుతూ కిచికిచ అంటూ రాగాలు తీసే పిచ్చుకలు కనుమరుగవుతున్నాయి. పర్యావరణంలో వచ్చే మార్పుల వల్ల వాటి సంఖ్య గణనీయంగా తగ్గిందని పక్షి ప్రేమికుల వాదన. వాటి ఉనికి ప్రశ్నార్థకంగా మారే అవకాశం ఉంది.

మన పూర్వీకులు విశ్వాసానికి ప్రతీకగా పిచ్చుకలను చెప్పుకునేవారు. వాటికి తాగునీరు ఆహారం అందించే వారు. ఇప్పుడు పిచ్చుకలు ఇళ్లలో కనిపించడం అరుదు. వాటి భవిష్యత్తు అగమ్యగోచరమైంది.ఇళ్లలో గహిణులు బియ్యం ఏరుతున్నప్పుడు సందడి చేస్తుండగా వాటికి ఆహారంగా బియ్యపు గింజలు వేసేవారు. పిచ్చుకల జీవన శైలి మానవాలితో ముడిపడి ఉంటుంది. ఆనాడు పిచ్చుక పై బ్రహ్మాస్త్రం అనే నానుడి ఏ విధంగా వచ్చిందోగాని ఆ పదం పిచ్చుకల పాలిట శాపంగా మారింది. అది ముచ్చటగా ఉండడంతో పిల్లలకు ఇష్టమైన పక్షి.

ఊర పిచ్చుక ఉంటే ఊరంత మేలు చేస్తుందని రైతులు నమ్మేవారు. పంటలు పండగానే రైతులు పిచ్చుకల కోసం వరి, సజ్జ, జొన్న కంకులను ఇళ్లలో వేలాడదీసేవారు. సెల్ టవర్లు, మొబైల్ ఫోన్లు పిచ్చుకలకు శాపంగా మారాయి. వీటిలో రే డీయేషన్ తీవ్రత ఎక్కువగా ఉండడం వల్ల అవి అంతరించి పోతున్నాయి. ఇళ్లలోకి వచ్చిన పిచ్చుకలకు ఆహారం త్రాగు నీరు అందించిన కొన్ని పిచ్చుకలనైనా కాపాడు గలుగుతాం.

వైద్యులుగా..రాజకీయనేతగా..'చిల్లూరు'

..క్రియాశీల రాజకీయ నాయకులుగా
..ముందుకు సాగుతున్న నేత
..ప్రజా వైద్యులుగా గుర్తింపు
..ప్రజాసేవలో..డాక్టర్ ఆదిశేషయ్య


సిఎంకు పుష్పగుచ్చం అంద,ఏస్తున్న డాక్టర్ ఆదిశేషయ్య పక్కన ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డ


డాక్టర్ ఆదిశేషయ్య

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు నియోజకవర్గంలో ప్రజా వైద్యులుగా రాజకీయ నేతగా ప్రజల్లో మంచి గుర్తింపు పొంది. క్రియాశీలకంగా మారిన బీసీ నేత డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య గత మూడు దశాబ్దాలుగా ఆత్మకూరు నియోజకవర్గంలో చిన్న పిల్లల వైద్యులుగా మంచి పేరు తెచ్చుకున్నారు.ఆత్మకూరు మాజీ శాసనసభ్యులు బొమ్మిరెడ్డి సుందర్ రామిరెడ్డికి శిష్యుడుగా ఆయన సలహాతో పాటు రాజకీయ ఆరం గ్రేట్రం చేశారు. పార్టీ అందించిన బాధ్యతలు పర్యవేక్షణకు నిరంతరం శ్రమిస్తూ ఉంటారు. ఆత్మకూరు పట్టణానికి చెందిన చిన్న పిల్లల వైద్య నిపుణులు మాజీ జెడ్‌పిటిసి సభ్యులుగా డాక్టర్ ఆదిశేషయ్యకు ఈ ప్రాంతంలో ప్రత్యేక స్థానం ఉంది. తన వైద్య ప్రయాణంలో 25 ఏళ్ల సిల్వర్ జూబ్లీ పూర్తి చేసుకున్న డాక్టర్ ఆదిశేషయ్య. ఆత్మకూరు మండలం, బట్టేపాడు గ్రామానికి చెందిన వారు. డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య చిన్నపిల్లల వైద్యులు నిపుణులుగా ఆత్మకూరు వైద్య వత్తిలో ఉన్న సమయంలో రాజకీయాలు తనకు ఇష్టం లేకపోయినా తన రాజకీయ గురువు తమ గ్రామానికి చెందిన కీర్తిశేషులు మాజీశాసనసభ్యులు డాక్టర్ బొమ్మిరెడ్డి సుందర రామిరెడ్డి ప్రోత్బలంతో రాజకీయ అరంగేట్రం చేశారు. తొలి ప్రయత్నంలోనే ఆత్మకూరు మండలం జెడ్‌పిటిసి మెంబరుగా విజయం సాధించారు.పార్టీ తన కందించిన బీసీ కార్యవర్గ సభ్యునిగా బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించారు. అటు రాజకీయంగా ఇటు వైద్య వత్తిలోనూ 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్నారు. డాక్టర్ ఆదిశేషయ్య పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పని చేశారు. ఆయన సమర్థతను చూసి ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి వైసిపిలో ఆత్మకూరు పట్టణ సచివాలయ కన్వీనర్‌గా ఎంపిక చేశారు. బాధ్యతలు స్వీకరించి అవిశ్రాంతంగా ప్రజలతో సంబంధాలు కలిగి పార్టీ సిద్ధాంతాలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న అభివద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడంలో ముందంజలో నిలిచారు. ఆత్మకూరు ఎమ్మెల్యే విక్రమ్ రెడ్డి విజయం కోసం తమ వంతు సహకారం అందిస్తూ ప్రజల్లో తిరుగుతున్నారు. నియోజకవర్గంలోను గ్రామాల్లోనూ చిన్నపిల్లల వైద్యులుగా డాక్టర్ ఆదిశేషయ్య అంటే తెలియని వారు ఉండరు అనేది వాస్తవం.

నా అనే వాళ్ల కోసం ఎంతటి పనైనా చేసేందుకు ముందుకు వచ్చే డాక్టర్ ఆదిశేషయ్య అంటే ప్రజలకు అభిమానం. ఎక్కువ మందికి వారికి అవసరమైన సహకారం అందిస్తూ పట్టణంలోనూ నియోజకవర్గంలోను ప్రత్యేకమైన స్థానం ఆదరణ ఉంది. బీసీ సామాజిక వర్గంలో ఉన్నత స్థానం ఉండడం ప్రజలలో ఎప్పుడూ నవ్వుతూ పలకరిస్తూ సన్నిహితంగా ఉండే కారణంతో ప్రస్తుతం ఆయన నిర్వహిస్తున్న పర్యవేక్షణ మాత్రం ప్రజల స్పందన బాగా ఉంది. డాక్టర్ ఆదిశేషయ్యతో పాటు ఆయన సతీమణి చిల్లూరు మంజూష భర్త అడుగుజాడల్లోనే నడుస్తూ స్థానిక రాజకీయాల వైపు మొగ్గ చూపారు. గతంలో వార్డు కౌన్సిలర్‌గా ప్రస్తుతం రాష్ట్ర ఆంధ్రప్రదేశ్ ఖనిజాభివద్ధి సంస్థ డైరెక్టర్ గా ప్రజాసేవకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. వారికి ఇద్దరు పిల్లలు. ఇద్దరు గౌరవమైన బాధ్యతయుతమైన వత్తిలో ఉంటూ అమెరికాలో స్థిరపడ్డారు. ఇటీవల ప్రజాస్పందన బాగుండటం ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి వద్ద సముచిత స్థానం సరైన గౌరవం ఉండడంతో ఆదిశేషయ్య పార్టీ కోసం శ్రమిస్తున్నారు. దీంతో డాక్టర్ ఆది శేషయ్యను పలువురు కార్యకర్తలు, నాయకులు తరచూ కలుస్తూ వారి సమస్యలను ఎమ్మెల్యే దష్టికి తీసుకెళ్లాలని చెబుతూ ఉంటారు.నమ్మిన వారి కోసం ,కార్యకర్తల కోసం నాయకుల కోసం, రాజకీయాల కోసం అధిక సమయం వెచ్చిస్తూ ప్రజాసేవలో ఆయన ముందుకు సాగుతున్నారు.


గడప గడప కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ ఆదిశేషయ్య